

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కార్యాచరణ

ధర్మపురి, ప్రభాతవార్త. జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించదగిన కేసులను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టాలని ధర్మపురి కోర్టు జడ్జి యేగి జానకి సూచించారు. సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లపై మంగళవారం పోలీసు అధికారులు, లీగల్ ఎయిడ్ కౌన్సెల్‌తో ఆమె సమావేశం నిర్వహించారు. పెండింగ్ క్రిమినల్ కేసుల్లో సాక్షులను కోర్టుకు హాజరుపరచడం, నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు చేయడం, నిందితులకు సమ్మన్లు జారీ చేయడం వంటి అంశాలపై చర్చించారు.

2లో




రీ-సర్వేను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

16లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 26, ఆగస్టు 2026 16 పేజీలు



అర్హులందరికీ

సంక్షేమ ఫలాలు

2లో

- ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు
- పెగడపల్లిలో అంగన్వాడీ భవనం ప్రారంభం.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- బీడీ కార్మికులకు దసరా తర్వాత కొత్త పింఛన్లు
- నియోజకవర్గానికి అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. పెగడపల్లి మండలంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి.. కొత్త అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించి, స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మండలంలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు.



2లో

రోడ్డు ప్రమాదాలకు చెక్..

ప్రమాదకర ప్రాంతాలపై నజర్!

- ప్రధాన రహదారులపై నిరంతర తనిఖీలు
- బ్లాక్‌స్పాట్లను గుర్తించి వెంటనే భద్రతా చర్యలు
- ఫ్లెక్సీలు, హోర్డింగులపై ప్రత్యేక డ్రైవ్
- హిట్ అండ్‌రన్ బాధితులకు సత్వర పరిహారం
- రోడ్డు భద్రతపై శాఖల సమన్వయం కీలకం: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు కరీంనగర్ జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణకు సిద్ధమైంది. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాటికి కారణమవుతున్న సమస్యలను పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించనున్నారు. ప్రధాన రహదారుల నుంచి నగరంలోని రద్దీ కూడళ్ల వరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణాల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు.



2లో

ఎరువుల కష్టాలు... ఈపాస్ తంటలు..

ప్రభాతవార్త కోనరావుపేట కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల ఎరువుల అమ్మకాలు ఆన్‌లైన్లో జరిగేలా ఫ్రేం వర్క్ ఫర్ ఫర్టి లైజర్ సేల్(ఎఫ్ఎఫ్ఎస్) పేరుతో నూతన యాప్‌ని తీసుకొచ్చింది.. ఇదివరకే యూరియా విక్రయాలు ఫర్టిలైజర్ యాప్లో కొనసాగుతుండగా.. ఇక నుంచి కొత్త యాప్ ను వినియోగించాల్సి ఉంటుంది.. ఇందుకు రైతులు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. దుకాణాల్లోని ఈ పాస్ యంత్రాల్లో వివరాలు నమోదు చేసిన తర్వాత ఎరువులు ఇవ్వాల్సి ఉంటుంది ఈ సమస్యలు రైతులకు ఇబ్బందిగా మారింది.

రోడ్డు ప్రమాదాలకు చెక్..
ప్రమాదకర ప్రాంతాలపై నజర్!

ప్రధాన రహదారులపై నిరంతర తనిఖీలు
బ్లాక్‌స్పాట్లను గుర్తించి వెంటనే భద్రతా చర్యలు
ఫ్లెక్సీలు, హోర్డింగులపై ప్రత్యేక డ్రైవ్
హిట్ అండ్‌రన్ బాధితులకు సత్వర పరిహారం
రోడ్డు భద్రతపై శాఖల సమన్వయం కీలకం: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు కరీంనగర్ జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణకు సిద్ధమైంది. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాటికి కారణమవుతున్న సమస్యలను పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించనున్నారు. ప్రధాన రహదారుల నుంచి నగరంలోని రద్దీ కూడళ్ల వరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణాల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్‌పర్సన్‌గా కలెక్టర్ చిత్రా మిశ్రా సమావేశానికి అధ్యక్షత వహించి జిల్లాలోని రోడ్డు భద్రతా పరిస్థితులు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.

ప్రమాదకర ప్రాంతాలే లక్ష్యం

జిల్లాలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన రహదారులను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ప్రమాదాలకు అవకాశం ఉన్న మలుపులు, కూడళ్లు, ఇరుకైన ప్రాంతాలు, రద్దీ ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. కేవలం ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు చేపట్టకుండా.. ప్రమాదం జరగకముందే లోపాలను గుర్తించి సరిదిద్దే విధంగా కార్యాచరణ ఉండాలని స్పష్టం చేశారు.రోడ్లపై గుంతలు, దెబ్బతిన్న ప్రాంతాలు, అసంపూర్తి పనులు, సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం వంటి సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల ద్వారా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోడ్డు భద్రతకు అవసరమైన సూచికలు, సైన్‌బోర్డులు, ఇతర సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.

సీసీ ప్యాచ్‌వర్క్‌లపై దృష్టి

రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట సీసీ ప్యాచ్‌వర్క్‌లు చేపట్టడంతో పాటు మేజర్ అప్రోచ్ రోడ్ల పనులను వేగవంతం చేయాలని సూచించారు. రహదారులపై ఏర్పడుతున్న సమస్యలు వాహనదారులకు ప్రమాదకరంగా మారకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు.నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ఓపెన్ డ్రైనేజీలు ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న అంశంపై సమావేశంలో చర్చించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న డ్రైనేజీలను గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల



రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ఆర్ఓబీల వద్ద సౌకర్యాలు..

రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, ప్రధాన వంతెనల వద్ద ప్రయాణికులకు, వాహనదారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వంతెనల పరిసరాల్లో రోడ్డు భద్రతకు సంబంధించిన లోపాలను పరిశీలించి వాటిని సరిచేయాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో సర్కిల్‌ల వారీగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. రానున్న గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజల రాకపోకలు పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రమాదాల వివరాలపై సీపీ సమీక్ష

అనంతరం నగర పోలీసు కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో నమోదవుతున్న రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఈచలాన్ల అమలు, హిట్‌అండ్‌రన్ కేసులపై తీసుకుంటున్న చర్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.రోడ్డు భద్రత కేవలం ఒక్క శాఖ బాధ్యత కాదని, పోలీసు, రవాణా, మున్సిపల్, ఆర్‌అండ్‌బీ, వైద్య తదితర శాఖలు సమష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని సమావేశంలో అభిప్రాయపడినట్లు సమాచారం.

సమన్వయంతోనే ఫలితం..

రోడ్డు ప్రమాదాల నివారణలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ఒక శాఖ గుర్తించిన సమస్యపై మరో శాఖ తక్షణమే స్పందించే విధంగా వ్యవస్థ ఉండాలని సూచించారు. సమావేశాల్లో నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా క్షేత్రస్థాయిలో వాటి అమలు జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రజల ప్రాణాల భద్రతే ప్రధానమని, ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రతి అధికారి తన పరిధిలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో రవాణా, పోలీసు, వైద్య, మున్సిపల్, అగ్నిమాపక, ఆర్‌అండ్‌బీ, ఎన్‌హెచ్ఏఐ శాఖల అధికారులు, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు
పెగడపల్లిలో అంగన్వాడీ భవనం ప్రారంభం..
స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
బీడీ కార్మికులకు దసరా తర్వాత కొత్త పింఛన్లు
ధర్మపురి నియోజకవర్గానికి అదనంగా
2 వేల ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. పెగడపల్లి మండలంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి.. కొత్త అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించి, స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మండలంలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు స్వయంగా కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వంటివని పేర్కొన్నారు. కొత్త భవనం అందుబాటులోకి రావడంతో చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణ వంటి కీలక సేవలు అంగన్వాడీ కేంద్రాల ద్వారానే అందుతున్నాయని వివరించారు.

పారదర్శకంగా రేషన్ పంపిణీ..

ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తోందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు చేరేలా యంత్రాంగం పనిచేస్తోందన్నారు.

ప్రతి రైతుకు భూదాన్ కారు

రాష్ట్రంలోని ప్రతి రైతుకు భూదాన్ కార్డు అందజేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని మంత్రి అడ్లూరి తెలిపారు. భూదాన్ కార్డులో రైతు పూర్తి వివరాలతో పాటు భూమి విస్తీర్ణం, డిజిటల్ మ్యాప్ వంటి వివరాలను పొందుపరుస్తామని చెప్పారు. తొలుత ల్యాగలమర్రి గ్రామంలో భూ సర్వే చేపడుతున్నామని చెప్పారు. గ్రామంలో మొత్తం భూమి ఎంత, అందులో ప్రభుత్వ భూమి ఎంత, ప్రైవేటు భూమి ఎంత అనే పూర్తి వివరాలు రీసర్వే ద్వారా స్పష్టమవుతాయని వివరించారు. భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో వివాదాలకు తావులేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

బీడీ కార్మికులకు కొత్త పింఛన్లు

బీడీ కార్మికులకు నూతన పింఛన్ల మంజూరు విషయంలో మంత్రి కీలక ప్రకటన చేశారు. అర్హులైన బీడీ కార్మికులకు దసరా పండుగ తర్వాత కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్ గౌడ్, డీఎస్ఓ జితేందర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుర్ర రాములు గౌడ్, తహసీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, స్థానిక సర్పంచి ఓరుగల అరుణశ్రీనివాస్, నందగిరి ఫ్యాక్స్ ఛైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, నాయకులు కడారి తిరుపతి, రాజేందర్‌రావు, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, కృష్ణహరి, మందపల్లి అంజయ్య, గంద్ర వెంకట్రావు, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, కుంచె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల కష్టాలు... ఈపాస్ తంటలు..

బుక్కైన రైతులు!

ప్రభాతవార్త కోనరావుపేట కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల ఎరువుల అమ్మకాలు ఆన్లైన్లో జరిగేలా ఫ్రేం వర్క్ ఫర్ ఫర్టి లైజర్ సేల్(ఎఫ్ఎఫ్ఎస్) పేరుతో నూతన యాప్‌ని తీసుకొచ్చింది.. ఇదివరకే యూరియా విక్రయాలు ఫర్టిలైజర్ యాప్లో కొనసాగుతుండగా.. ఇక నుంచి కొత్త యాప్ ను వినియోగిం చాల్సి ఉంటుంది.. ఇందుకు రైతులు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. దుకాణాల్లోని ఈ పాస్ యంత్రాల్లో వివరాలు నమోదు చేసిన తర్వాత ఎరువులు ఇవ్వాల్సి ఉంటుంది ఈ సమస్యలు రైతులకు ఇబ్బందిగా మారింది.

మొరాయిస్తున్న ఈపాస్ యంత్రాలు..

కేంద్రం ప్రవేశ పెట్టిన నూతన ఎఫ్ఎఫ్ఎస్ యాప్లో ఎరువుల విక్రయానికి దుకాణదా రులు ఇబ్బందులు పడుతున్నారు. ఎరువుల వివరాలను ఈ పాస్ మిషన్లో నమోదు చేసిన తర్వాతఎరువులు ఇవ్వాల్సి ఉండ టంతో " సమస్యలు ఎదురవు తున్నాయి. ఈ సమస్యలు తొలగితే.. అమ్మకాలు పారదర్శకంగా జరుగుతాయి. దుకాణదారులు కృత్రిమ కొరత సృష్టించడానికి వీలుండదు.

వివరాల నమోదు తప్పనిసరి..


రైతులు సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా ఆధార్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోను నంబరుతో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా సర్వర్ మొరాయిస్తోంది. దీంతోదుకాణదారులు ఒక్కో రైతుకు 1020 నిమిషాలు కేటాయించాల్సి వస్తోంది. మరికొందరు దుకాణదారులకు నూతన యాప్పై సరైన అవగాహన లేక ఇబ్బందిపడుతున్నారు.కేంద్రం తీసుకొచ్చిన నూతన యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే ఆన్లైన్లో రైతుల వివరాలు కనిపించాలి. సెల్ఫోన్ కు వచ్చిన ఓటీపీ ఆధారంగా లాగిన్ కావటంతో పంటల వివరాలు, ఎరు వుల బస్తాల సంఖ్య కనిపిస్తుంది. ఫార్మర్ రిజిస్టే షన్ చేయించుకోని రైతులకు ఆన్లైన్లో డాటా ఖినాట్ ఫౌండ్ఖి అని రావటంతో ఎరువులను పొందడానికి అవకాశం లేదు. రైతులు ఏఈవో లను సంప్రదిస్తే ఆన్లైన్లో నమోదు చేస్తారు

మండల మ్యాపింగ్ తో తంటలు ...

కేంద్రం అమలు చేస్తున్న నూతన యాప్లో ఎరువుల బుకింగ్ కు మండల మ్యాపింగ్ విధానం అమలు చేస్తున్నారు. ఒకే రైతుకు రెండు, మూడు మండలాల పరిధిలో, శివారులో సాగు భూములు ఉండగా ఒకే చోట ఎరువులు పొందటానికి వీల్లేకుండా పోయింది. దీంతో ఎన్ని మండలాల పరిధిలో భూములుంటే అక్కడే ఎరువుల బుకింగ్ చేయాల్సి రావటంతో వ్యయ, ప్రయాసలకు గురవుతున్నారు. సాగు విస్తీర్ణం మేరకు ఆన్ లైన్లో వివరాల ఆధారంగా ఒకే చోట ఎరు వులు పొందేలా వెసులుబాటు కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఎరువులు అందజేయాలని మండల రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కార్యాచరణ

ధర్మపురి, ప్రభాతవార్త. జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించదగిన కేసులను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టాలని ధర్మపురి కోర్టు జడ్జి యేగి జానకి సూచించారు. సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లపై మంగళవారం పోలీసు అధికారులు, లీగల్ ఎయిడ్ కౌన్సెల్‌తో ఆమె సమావేశం నిర్వహించారు. పెండింగ్ క్రిమినల్ కేసుల్లో సాక్షులను కోర్టుకు హాజరుపరచడం, నాన్‌బెయిలబుల్ వారంట్లను అమలు చేయడం, నిందితులకు సమ్మన్లు జారీ చేయడం వంటి అంశాలపై చర్చించారు. లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించి, కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందేలా పోలీసు, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జడ్జి సూచించారు. ఈ సమావేశంలో ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐలు సదకర్, ఉదయ్, రవీందర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ జలీం, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ రమేష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



పారమిత హెరిటేజ్ సి.బి.యస్.ఈ పాఠశాలలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ సి.బి.యస్.ఈ పాఠశాలలో ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థుల ప్రమాణ స్వీకార వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డా++ ఇ. ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా పరుగును నిర్వహించి క్రీడా జ్యోతిని వెలిగించారు.. ఇందులో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా++ ఇ. ప్రసాదరావు నూతనంగా ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ హెడ్, కల్చరల్ హెడ్, డిసిప్లేన్ హెడ్, డిప్యూటీ హెడ్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ క్యాబినెట్ లో ఎన్నికైన విద్యార్థులందరూ కేవలం చదువులోనే కాకుండా అద్భుతమైన నాయకత్వ లక్షణాలను అలవరుచుకుని అన్నీ రంగాలలో ముందుడాలని, అప్పుడే ఆ విద్య సంపూర్ణ విద్య అవుతుందని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన,రశ్మిత,అనుకర్ రావు, వి.యు.యం. ప్రసాద్,వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

-పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి:అదనపు డీఆర్‌డీఓ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ మల్లేష్ పాల్గొని,ఎంపీడీవో పద్మజ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అదనపు డీఆర్‌డీఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం ఎంతో కీలకమని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మొక్కలు నాటడంతో పాటు వాటికి క్రమం తప్పకుండా నీరు అందించి,అవి పెరిగే వరకు బాధ్యతగా సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామాల్లో పచ్చదనం పెంచడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణం



ఏర్పడటంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు.వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజాభాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంట కావేరి,ఉప సర్పంచ్ దాడి మనోహర్ యాదవ్, ఎంపీఓ శేషయ్య సూరి,గ్రామ పాలకవర్గం, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి: ఏడుగురు అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కరీంనగర్‌లోని శర్మనగర్ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఒక జూద స్థావరంపై పోలీసులు దాడి చేశారు. మంగళవారం సాయంత్రం శర్మనగర్‌లోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఏడు వేల ఏడు వందల ముప్పై రూపాయల నగదుతో పాటు ఎనిమిది మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న వారిలో శర్మనగర్‌కు చెందిన బండ హరిబాబు, రావుల అనిల్ కుమార్, చల్లోజి హరికృష్ణలతో పాటు భగత్‌నగర్‌కు చెందిన బొల్లబత్తిని శ్రీనివాస్, కిసాన్ నగర్‌కు చెందిన గసిగంటి సంపత్, చెల్లోజు అరుణ్ కుమార్, ఆర్‌టిసి కాలనీకి చెందిన బుసుమల్ల కిషోర్ ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. నగరంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతుల శ్రమకు ప్రకృతి కానుక ఓణం



కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త : కేరళలో అత్యంత ఘనంగా జరుపుకునే పంట పండుగ ఓణం అని, రైతుల ఏడాది పొడవునా సాగించిన కఠోర శ్రమకు ప్రకృతి అందించిన కానుకను వేడుకగా జరుపుకుంటారని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఊట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలో ఉన్న ఆల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్ విద్యార్థులు మంగళవారం నాడు ఓణం పండుగను సంప్రదాయ ఉత్సాహంతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. కేరళ పంట పండుగ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల పూల అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు కేరళ సంప్రదాయ దుస్తులను ధరించి వేడుకలకు హాజరయ్యారు. దీపం వెలిగించి వేడుకలను ప్రారంభించిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి, విద్యార్థులకు ఓణం పండుగ ప్రాముఖ్యతను వివరించారు. పురాణ ప్రసిద్ధ రాజు మహాబలి స్వదేశానికి తిరిగి రావడాన్ని కూడా సూచిస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు కేరళ రాష్ట్రానికి చెందిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను ఇచ్చారు. ఈ పండుగ చాటిచెప్పే ఐక్యత, సోదరభావం అనే సందేశాన్ని విద్యార్థులు అనుభూతి చెందారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మానేరు విద్యార్థుల ఎంపిక

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:హైటీరాబాద్ లోని ఎల్బీనగర్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో పట్టణంలోని మానేరు సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారు. దీక్షిత, లతా శర్మ, శరణ్య అశ్విక్‌లు వివిధ విభాగాల్లో పోటీపడి పతకాలు సాధించి జిల్లాకు, మానేరు విద్యాసంస్థలకు కీర్తి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి విద్యార్థులను అభినందించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించడం విద్యార్థుల కృషి, పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను డైరెక్టర్ కడారి సునీత రెడ్డి, ప్రిన్సిపల్ రాజు చాకో, పీఈటీలు స్వామి, తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



నేరాలు-దారుణాలు

వృద్ధురాలి మృతి కేసు ఛేదనలో కీలక ఆధారాలు అందించిన గ్రామస్థులకు జిల్లా ఎస్పీ సన్మానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామ శివారులో జరిగిన వృద్ధురాలి మృతి కేసును జగిత్యాల రూరల్ పోలీసులు 4 గంటలో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు.ఈ కేసు దర్యాప్తులో కీలకమైన ఆధారాలను పోలీసులకు అందించి సహకరించిన తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దోమల రవి,దోమల గంగాధర్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.వారి సేవలను గుర్తించి ఇద్దరికీ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల ఛేదనలో పోలీసులకు ప్రజల సహకారం ఎంతో కీలకమని అన్నారు.గ్రామాల్లో లేదా పరిసర ప్రాంతాల్లో ఏదైనా నేరం జరిగినా,అనుమానాస్పద సంఘటనలు గమనించినా లేదా నేరానికి సంబంధించిన సమాచారం తెలిసినా ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు ప్రజలు సకాలంలో అందించే సమాచారం నేరాల నియంత్రణతో పాటు కేసుల దర్యాప్తులో కూడా కీలకంగా మారుతుందని తెలిపారు.ఈ కేసులో దోమల రవి,దోమల గంగాధర్ అందించిన బైక్‌కు సంబంధించిన ఫోటో ఆధారాలు పోలీసుల దర్యాప్తులో కీలకంగా మారాయని ఎస్పీ పేర్కొన్నారు.కేసు ఛేదనలో విలువైన ఆధారాలను అందించి పోలీసులకు సహకరించిన దోమల రవి,దోమల గంగాధర్లను ఎస్పీ అభినందిస్తూ, ప్రతి పౌరుడు పోలీసులతో సమన్వయంతో వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఏదైనా నేరం జరిగినప్పుడు లేదా నేరానికి సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్,ఎస్.ఐ ఉమా సాగర్,సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ కూలడంతో బోల్తా పడ్డ ట్రాక్టర్

రెండు సంవత్సరాల క్రితమే నిర్మాణం

సారంగాపూర్ ప్రభాత వార్త:సీసీ రోడ్ పై ట్రాక్టర్ వెళుతుండగా అకస్మాత్తుగా సీసీ రోడ్డు కూలిపోవడంతో ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన సారంగాపూర్ మండల లక్ష్మీదేవీ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గొల్లవాడకు వెళ్లే ప్రధాన రహదారి రెండు సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్ సి సి రోడ్డు నిర్మాణం చేపట్టారు. పాఠశాల సమీపంలో నూతనంగా గృహ నిర్మాణం చేపడుతున్న వ్యక్తి కి సిమెంట్ ఇటుకలు తీసుకొని వస్తున్నా ట్రాక్టర్ అకస్మాత్తుగా రోడ్డు కిందికి కుంగటంతో ట్రాక్టర్ ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ లోని తాపుకు తో పాటు కూలీలు కిందపడగా స్వల్ప గాయాలయ్యాయి.అదే సమయంలో అటు వైపు ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. సుమారు రెండేళ్ల క్రితమే నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే రోడ్డు ఇలా కూలిపోయిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి ఉపయోగించిన మెటీరియల్, పనుల నాణ్యతపై అధికారులు సమగ్రంగా పరిశీలించకుండానే అధికారులు మామూలుగా తీసుకోవడం పలు విమర్శలకు తావిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోడ్డు అకస్మాత్తుగా కుంగిపోవడంతో వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, రోడ్డు నాణ్యతపై విచారణ చేపట్టి సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కాగా అటు వైపుగా రహదారిని మూసివేసినట్లు స్థానికులు తెలిపారు.అలాగే ప్రమాదకరంగా మారిన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఘనంగా ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:





నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ వై. అనూప్ రావు హాజరయ్యారు. పట్టణంలోని వేములవాడ రోడ్డులో ఉన్న హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ధర్మపురి అరవింద్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం గడి స్కూల్‌లో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు స్లేట్లు, పుస్తకాలు, స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సేవా భావాన్ని చాటుకున్నారు.ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాల దినోత్సవంగా నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం,దళితమోర్చా, కిషన్‌మోర్చా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుల గణన పారదర్శకంగా జరగాలి కేంద్ర గెజిట్ నోటిఫికేషన్‌పై స్పష్టతనివ్వాలి

- డాక్టర్ పరికిపండ్ల అశోక్

జమ్మికుంట / హుజురాబాద్,ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా చేపట్టే జనగణనలో కుల గణనను పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని బిసి దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 14న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ షెడ్యూల్‌లోని 10వ అంశంలో కేవలం ఖిఎస్సీ/ఎస్టీ/కులంఖి అని మాత్రమే పేర్కొన్నారని,ఓబీసీ/ఎస్ఈబీసీ వర్గాలను విడిగా ప్రస్తావించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ మేరకు మంగళవారం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, సెన్సెస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణకు ఆయన లేఖ రాశారు. గతంలో ఓపెన్ ఎండెడ్ విధానం వల్ల ఎస్ఈసీసీ2011లో అక్షరదోషాలు, స్థానిక పేర్లు, పర్యాయపదాల కారణంగా తీవ్ర గందరగోళం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ సమస్య పునరావృతం కాకుండా ప్రతి కులానికి ఒక ప్రత్యేక డిజిటల్ కోడ్ కేటాయించాలని, జాబితాలో లేని కులాల నమోదు కోసం పటిష్ట ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.హుజూరాబాద్‌లో ఉత్తరాల ఉద్యమం బిసిల వాటాను శాస్త్రీయంగా తేల్చాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు బండారి సదానందం ఆధ్వర్యంలో బిసి కుల సంఘాల నాయకులు స్థానిక పోస్టాఫీసులో ప్రధానికి ఉత్తరాలు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా బండారి సదానందం మాట్లాడుతూ... స్పష్టత, శాస్త్రీయత లేని కులగణనను రుద్దితే చూస్తూ ఊరుకోబోమని, చైతన్యవంతులైన బిసిలు మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసిల పక్షపాతిగా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. కేంద్రం తక్షణమే స్పందించి బిసిలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని, లేనియెడల తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు కన్నబోయిన మహేందర్ యాదవ్, చేనేత సెల్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రామచంద్రం, పెద్దపాపయ్యపల్లి గ్రామ అధ్యక్షుడు సుంకనపల్లి శ్రీనివాస్, సంఘెం శ్రీనివాస్ (చిక్స్), సంఘెం శ్రీనివాస్ (మెడికల్), పంజాల వెంకటేష్ గౌడ్, దాసరి తేజ, వేముల మల్లయ్య, పూలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫామ్లు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని 26వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు నూతన యూనిఫాంలను మాజీ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తోందని అన్నారు. అందులో భాగంగానే నేడు ఉచితంగా నూతన యూనిఫామ్‌ల పంపిణీ చేపట్టడం జరిగిందని తెలిపారు. కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు ఉచిత విద్యా సామగ్రి, దుస్తులను అందిస్తున్నందున, తల్లిదండ్రులందరూ ఈ సదవకాశాన్ని గుర్తించి తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వాణి, శారద , విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :



హైదరాబాదులోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగానే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి నిధుల మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

కోరుట్ల వార్త



ఎఫ్ఎల్ఎన్ పై మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్ష

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మండల వనరుల కేంద్రం నందు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా సామర్థ్యాల సాధన పై కోరుట్ల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూతెలంగాణ పాఠశాల విద్యలో చిన్నారులు ప్రాథమిక దశలోనే చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు సాధించేలా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు అమలు జరగాలన్నారు.ఎఫ్ఎల్ఎన్ లో సాధారణంగాపిల్లల స్థాయి గుర్తింపు, పిల్లల సామర్థ్యానికి అనుగుణంగా బోధచదవడం,రాయడం,సంఖ్యా కార్యకలాపాలుఆటలు, కథలు, పాటలు, టీ ఎల్ఎం ల ద్వారా బోధనిరంతర మూల్యాంకనంవెనుకబడిన విద్యార్థులకు రెమెడియల్ సపోర్ట్ తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలన్నారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ అమలు జరిగేలా ప్రతి ఉపాధ్యాయుడు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు,వి.గంగాధర్, బారీ, జ్యేష్ఠ, సిఆర్పిలు పి.గంగాధర్, దేవేందర్, జ్యోతి, మన్విత, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కోరుట్ల కౌన్సిల్ సాధారణ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో చైర్ పర్సన్ వసంత తిరుమల అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో పొందుపరచిన 8అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. పట్టణములోని అన్ని వార్డుల లో మురికి కాలువలు శుభ్రం చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని, వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వార్డు సభ్యులందరు కోరారు. అనంతరం చైర్ పర్సన్, గౌరవ సభ్యులందరూ ప్రస్తుత వర్షాకాల దృష్ట్యా అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయలని, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహిద్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

14వ సారి రక్తదానం చేసిన అమేర్

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని సాహితీ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీ కి రాత్రివేళ అత్యవసరంగా అరుదైన రక్తం ఏబి పాజిటివ్ అవసరం ఉందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి. ఆమేర్ కు తెలపగానే వెంటనే స్పందించి మెట్‌పల్లి లోని రాధ బ్లడ్ బ్యాంక్ లో 14వ సారి రక్తదానం చేశాడు. రక్తదానం చేసిన ఎండి.ఆమేర్ ను పేషెంట్ బంధువులు, హాస్పిటల్ సిబ్బంది అభినందించారు.

పీఆర్సీ,పెండింగ్ డిఏ బిల్లులు వెంటనే చెల్లించాలి

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్

తిమ్మా పూర్,ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ లో గల ఇరిగేషన్ శాఖ కార్యాలయ ఆవరణలోని అమ రవీరుల స్తూపం వద్ద తెలం గాణ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు టీఎన్జీవో యూనియన్ తిమ్మా పూర్,గన్నేరువరం యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్ ఆధ్వర్యంలో మంగళ వారం ఉద్యమ కార్యాచరణపై ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులుగా టీఎన్జీవో, టీజీవో,ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిఎస్, రిటైర్డ్ ఎంప్లా యిస్ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేమ్ లక్ష్మ ణ్ రావులు మాట్లాడుతూ... ఉద్యోగుల ప్రధాన సమస్య లైన పిఆర్సి అమలు,పెం డింగ్లో ఉన్న డిఏలు, సిపి ఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపు వంటి పలు సమ స్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమ స్యల పరిష్కారానికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 27వ తారీకున జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమం, సెప్టెంబర్ 1నజిల్లా కేంద్రంలో పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్య క్రమం, అదేవిధంగా సెప్టెంబర్ 10నచలో హైదరాబాద్- మహా ధర్నా కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు ప్రకటించారు.కావున ఉద్యోగ మిత్రులం



దరూ ఈ ఉద్యమ కార్యాచర ణలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యద ర్శి సంగ్నె లక్ష్ మ్ణ్ రావు, టీజీవో రాష్ట్ర నాయకులు మామిడి రమేష్,టీఎన్జీవో రాష్ట్ర నాయకులు రాగి శ్రీను,ఎన్టిపిఏ ల సంఘం ప్రదాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి,జిల్లా నాయకులు హరికృష్ణ,హర్మిందెర్ సింగ్, కాలిచరణ్,అరవింద్ రెడ్డి, జి.రమేష్,ప్రసాద్ రెడ్డి, సరిత, కరుణ, అజ్జర్, కె.శ్రీను, తిమ్మాపూర్ యూ నిట్ అధ్యక్షులు పోలు కిషన్, కోశాధికారి అశోక్ రెడ్డి పుప్పా ల,నాయకులు పి.శ్రీను, రవీందర్ స్వామి, మహేందర్, సరస్వతి, పవిత్ర,నాల్గవ తరగతి జిల్లా అధ్యక్షులు రామస్వామి,నాల్గవ తరగతి సంఘం కేంద్ర సంఘం ఎల్ ఎం డి యూనిట్ అధ్యక్షుడు బుర్ర రాజయ్య, కార్యదర్శి చిర్ర రాజయ్యతో పాటు ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగు లు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఓడేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్‌తో గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఆయన చేస్తున్న సేవలు మరింత కొనసాగాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రశాంత్



గౌడ్, వార్డు సభ్యులు నరేడ్ల రమేష్, దాసరి దామోదర్, పూదరి స్వప్న మహేందర్, గ్రామస్తులు మొగిలి శ్రీను, దాసరి రవీందర్, ముష్కే సది, షేర్ స్వామి, ఐత రాజు, ఎర్రబెల్లి పాపారావు, మురళీ, కారోబార్ అక్కపాక ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్ తదితరులున్నారు.

మొక్కలు విరివిగా నాటి సంరక్షించాలి

వన మహోత్సవంలో సర్పంచ్ రేండ్ల శారద



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని మం గళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మొక్కలు నాటి పర్యావరణ పరి రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పచ్చదనం పెంపొం దించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని అందించేందుకు మొక్క లను విరివిగా నాటి సంరక్షించాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను గ్రామ ప్రజలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పులేటి ప్రదీప్,ఉసర్పంచ్ కస్ప మహేందర్, ఐకెపి సిసి బండి శ్రీధర్,ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య మరియు వార్డు సబ్యులు రేండ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

డ్రీమ్ నెక్సస్ 2026 ఫ్రెషర్స్ డే

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ డ్రీమ్ డిఫెన్స్ అకాడమీ-డ్రీమ్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో డ్రీమ్ నెక్సస్ 2026 ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వ హించినట్లు ఒక ప్రకటనలో మంగళ వారం కళాశాల యాజమాన్యం పేర్కొ న్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ మధుసూదన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులను సాదరంగా ఆహ్వానించారు. విద్యార్థుల ఉత్సాహభరిత సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేడుకలను విజయవంతం చేసిన అతిథులకు, తల్లిదండ్రులకు,అధ్యాపక బృందానికి, కళాశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రత్నా పద్మావతి

జూనియర్ సివిల్ జడ్జి లావణ్యకు ఘన సన్మానం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాలలో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన లావణ్య కక్షి దారులకు న్యాయ అందించారని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రత్న పద్మావతి కొనియాడారు. జగిత్యాల జిల్లా కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించి సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న లావణ్యకు జగిత్యాల బార్ అసోసియేషన్ మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికింది.ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రత్నా పద్మావతి మాట్లాడుతూ... లావణ్య అనతి కాలంలోనే వెయ్యికి పైగా కేసులను పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం అందించారని కొనియాడారు. ఉద్యోగంలో బదిలీలు సహజమని, పదోన్నతి పొందడం ఎంతో సంతోషంగా ఉందని, అయితే జగిత్యాల నుండి బదిలీపై వెళ్తుండడం బాధగా ఉందని ఆమె అన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం న్యాయ వాదులు లావణ్యకి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిఖిషా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య, ఉపాధ్యక్షులు మర్రిపెల్లి సత్యప్రకాశ్, ప్రధాన కార్యదర్శి అందే మారుతి, న్యాయవాదులు రాచకొండ శ్రీరాములు, బండ భాస్కర్ రెడ్డి, డబ్బు లక్ష్మారెడ్డి, ముదిగంటి జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు,పెండెం మహేందర్,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



ఎన్టీపీసీ,ప్రభాతవార్త:సుల్తానాబాద్ ప్రాంతంలోని రైస్‌మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ నేషనల్ సెక్రటరీ బాబర్ సలీం పాషా హామీ ఇచ్చారు.మంగళవారం రామగుండం ఎన్టీపీసీలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్ ఆధ్వర్యంలో రైస్‌మిల్ కార్మిక నాయకులు ఆయనను కలిసి తక్కువ వేతనాలు, అధిక పని గంటలు, కార్మిక హక్కుల అమలు తదితర సమస్యలను వివరించారు.కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బాబర్ సలీం పాషా, ఐఎన్‌టీయూసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూమల్ల చందర్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పురం హరికిషన్‌రావు, వేగోళం శంకర్‌గౌడ్, చొప్పరి శ్రీనివాస్, పోషవేణి బాలకిషన్, రెడ్డి ఐలయ్య, చొప్పరి వెంకటేష్, కంకణాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడి కుటుంబానికి అండగా బిఆర్ఎస్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని కూనారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జానపదకళాకారుడు,,ఉగ్గే తిరుపతి సోమవారం అనారోగ్యంతో మరణిం చాడు. మంగళవారం మండల మాజీ జెడ్పిటిసి మాజీ మండల అధ్యక్షుడు వంగల తిరుపతిరెడ్డి నూనెటి సంపత్ యాదవ్ లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు మృతుని కుటుంబాన్ని.. పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ మంతెన రాజయ్య ఉప సర్పంచ్ బోడకుంట్ల తిరుపతి మాజీ ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు

ఎక్లాస్‌పూర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో మాస్ ప్లాంటేషన్

-వెయ్యి మొక్కలు నాటిన అధికారులు



మంథని ప్రభాతవార్త :మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ లో వన మహోత్సవంలో భాగంగా మంగళవారం మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వీబీజీ రాంజీ పథకం ఆధ్వర్యంలో ఎక్లాస్‌పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ అప్పల పర్వతాలు యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని ఎంపీడీవో శ్రీజా రెడ్డి హాజరయ్యారు. ఎక్లాస్‌పూర్ రిజర్వ్ ఫారెస్ట్ లోని గాడిదల గండి వద్ద సుమారు 1000 మొక్కలను నాటించారు. 50 మంది కూలీలతో ఈ మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీజా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివ్యూటీ రేంజ్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్, ఐకేపీ ఏపీఎం, సీసీ, మహిళా సంఘ సభ్యులు, వీబీజీ రాంజీ ఉద్యోగులు ఏపీఓ, జేఈ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్‌కు జువ్వాడి వినతి

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంత్రితో చర్చించారు.నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పలు పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని జువ్వాడి నర్సింగరావు కోరారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు



స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఆశా వర్కర్లకు అండగా...కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త:



ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని మెడికల్ కౌన్సిల్ కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించిన ధర్నాలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వారు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్లకు మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిరక్ష్యం చేస్తే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఆశా వర్కర్ల హక్కుల పరిరక్షణతో పాటు వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

పాంచజన్య సంకల్పసభ పోస్టర్ల ఆవిష్కరణ

మెట్‌పల్లిటౌన్,ప్రభాతవార్త:

నిజామాబాద్‌లో ఈనెల ఆగస్టు 31న నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభ పోస్టర్లను తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) నాయకులు మంగళవారం మెట్‌పల్లిలో ఆవిష్కరించారు. మెట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, సభ పర్యవేక్షకులు డాక్టర్ రఘు ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సభ నిర్వహించనున్నట్లు డాక్టర్ రఘు తెలిపారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ ఏర్పాటు అనంతరం కవిత



తొలిసారిగా నిజామాబాద్‌కు వస్తున్న నేపథ్యంలో సభకు పెద్ద ఎత్తున హాజరై ఆమెకు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు చెట్ల పెళ్లి సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, రేండ్ల రాజన్న, కోరుట్ల రాజు,మేడిచెల్మెల నాని, ముకీమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డు గోసంగి సంఘ భవనంలో 7వ వార్డు కౌన్సిలర్,బీజేపీ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్లు ధర్మపురి వైష్ణవ్, నవ్యలు శిబిరానికి హాజరై వార్డు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు, మందులు ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా ధర్మపురి స్వరూప వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో 7వ వార్డు ప్రజలకు తాను ఇచ్చిన హామీ మేరకు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రతి ఐదు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తానని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ ప్రతి ఐదు నెలలకు ఒకసారి 7వ వార్డు లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి వార్డు ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.వార్డుప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వారికి సకాలంలో వైద్య సేవలు అందించడమే శిబిరం ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ శిబిరానికి వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. వారికి మందులను ఉచితంగా అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ



యాదగిరి బాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, పుదరి అరుణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్, నరేందర్ రెడ్డి, సదాశివకుమార్, మిట్టపెల్లి కృష్ణమూర్తి, జంగుల అనిల్, పాసుకంటి శ్రీను, సంకు ప్రసాద్, బోగ దత్తు, ఆనంద్,నూనె క్రాంతి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన మాకునూరి రోషిత్(26) మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ తెలిపారు.ఎస్ఐ కథనం ప్రకారం..రోషిత్ కు వివాహమై సంవత్సరంనర అవుతున్నా,సంతానం కలగడం లేదని మనస్థాపం చెంది ఇంట్లో భార్య నిద్రిస్తున్న సమయంలో మంగళవారం తెల్లవారు జామున ఇంట్లో మేడపై ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, మృతుని తండ్రి రమేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ పేర్కొన్నారు.కాగా..ఒక్కగానొక్క కుమారుడు రోషిత్ మృతి చెందడంతో తల్లితండ్రుల రోదనలు మిన్నంటాయి.స్నేహితులు, బందు మిత్రుల అశ్రునయణాల మధ్య అంత్యక్రియలు ఆత్మకూరు లో నిర్వహించారు.

మెట్‌పల్లి వార్త



రేగుంటలో ఘనంగా వన మహోత్సవం

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గనవేని నందిని మల్లేష్ యాదవ్ కార్యదర్శి వినీత వార్డ్ మెంబర్లు బాస రాజారెడ్డి,ఎండీ భోసీర్,కలసాని రాజన్న, కత్తి నరేష్,ఖైర లక్ష్మి,కారోబార్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఖాసీం,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

అంగరంగా వైభవంగా మంగళగౌరీ వ్రతం

కోరుట్ల, ప్రభాతవార్త :



పవిత్ర శ్రావణ మాసమును పురస్కరించుకోని ఆలయంలో తమ పసుపు, కుంకుమలు చల్లంగ ఉండాలంటూ మహిళలందరూ సామూహిక మంగళగౌరి వ్రతం నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ ప్రధాన అర్చకులు పాలేపు రామశర్మ వైదిక నిర్వాహణలో మహిళలు మంగళహారతులచే భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం లో పెండెం గణేష్, అర్చకులు వినయ్ శర్మ, శీలం జయలక్ష్మి మున్సిపల్ కౌన్సిలర్, ఆలయ నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.

నవజ్యోతి హైస్కూల్‌లో ఓనం సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని నవజ్యోతి హైస్కూల్‌లో మంగళవారం ఓనం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేరళ సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.విద్యార్థులు రంగురంగుల పూలతో అందమైన పూకళం ఏర్పాటు చేసి, ఓనం పండుగ విశిష్టతను తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ నృత్యాలు, పాటలు, ఇతర కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సుకుమారన్ మాట్లాడుతూ, ఓనం పండుగ కేరళ సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు వివిధ రాష్ట్రాల పండుగలు, సంస్కృతుల గురించి తెలుసుకోవడం ద్వారా భారతదేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలు సంరక్షించాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

- గోరంటాలలో వనమహోత్సవం

- మెగాప్లాంటేషన్ లో 50 వేల మొక్కలు నాటేలక్ష్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములై నాటిన మొక్కలను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. అటవీశాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం గోరంటాలలో మంగళవారం నిర్వహించిన వనమహోత్సవం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటి వన మనోత్సవాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవులను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని పిలుపు నిచ్చారు. దీంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తెలిపారు. అడవులతోనే వర్షాలు కురుస్తాయని వివరించారు. అటవీ విస్తీర్ణం తగ్గడంతో వన్యప్రాణులు, పక్షుల మనుగడకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వన్యప్రాణులు ఇండ్లలోకి వస్తున్నాయని పేర్కొన్నారు.తద్వారా పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నట్లు వివరించారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ కురిసే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లా మొత్తంలో 8,65,200 లక్ష్యం కాగా, 6,89, 212 మొక్కలు నాటి.. 79.66 శాతం లక్ష్యం పూర్తి చేసినట్లు వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా రెండు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో



ప్రతి ఇంటికి మూడు నుంచి ఐదు మొక్కలు పంపిణీ చేస్తామని, అందరూ వాటిని సంరక్షించాలని కోరారు. మునగ మొక్కలు నాటాలని, దీంతో ఆరోగ్య పరంగా ఎన్నో లాభాలు ఉన్నట్లు వివరించారు. ప్రతి ఇంటికి ఇచ్చిన తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నుంచే చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటంతో పర్యావరణ ఇబ్బందులు అనారోగ్య సమస్యలు ఎదురవు తున్నాయని తెలిపారు. మార్కెట్, కిరాణా షాపుకి వెళ్లినప్పుడు బట్ట సంచితో వెళ్లాలని తెలిపారు. ప్రతి ఇంట్లో వివాహ మహోత్సవంలో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమురిశెట్టి విజయ, సర్పంచ్ లతిక, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు జిల్లా రైతుల అడుగులు

-ఈ సీజన్లో 1700 ఎకరాల్లోఆయిల్‌పామ్, కూరగాయలు,పూలమొక్కల సాగు

-క్షేత్రస్థాయిలో ప్రతివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలన

- ఉత్తమ రైతులకు అభినందనలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతుల అడుగులు వేస్తున్నారు. దీర్ఘకాలికంగా ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, అలాగే కూరగాయలు, పూల తోటల సాగు చేస్తున్నారు. కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక దృష్టి.. పక్కా కార్యాచరణ సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రతి వారం జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్న రైతులను నేరుగా కలిసి సాగు విధానాలు, పంట దిగుబడి, ఆదాయం తదితర వివరాలు సేకరిస్తూ.. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు :



జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రణాళిక ప్రకారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పూల మొక్కల సాగుతో లాభాలను వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ.. కరపత్రాలు రైతులకు పంచి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉద్యానవన, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో నిర్వహించారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 420 ఎకరాల్లో రైతులు వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగులోకి మారారు.

1250 ఎకరాల్లో కూరగాయల సాగు..

ఎల్‌నినో ప్రభావం, ఇబ్బందులు అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశం జిల్లాలోని రైతులు దాదాపు 1250 ఎకరాల్లో వివిధ రకాల



కూరగాయలు, 35 ఎకరాల్లో వివిధ రకాల పూల మొక్కలు సాగు చేస్తున్నారు. ఆయా పంటల సాగుతో రైతులకు నిరంతర ఆదాయం సమకూరుతున్నది.సంప్రదాయ వరిసాగుకు స్వస్తి పలికి 25 నుంచి ముప్పై ఏండ్ల పాటు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ తోటల సాగు వైపు రైతులు మారారు. ఈ సీజన్లో జిల్లాలో ఇప్పటివరకు 162 మంది రైతులు 420 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశారు. మొదటి మూడు ఏండ్లపాటు అంతర పంటలు సాగు చేసి ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం ఆయిల్ పామ్ ఒక టన్నుకు రూ. 23 వేలపైగా ధర ఉంది. జిల్లాలో సంప్రదాయ వరి సాగుకు స్వస్తి పలుకుతూ.. మిగితా పంటలు సాగు చేస్తున్న ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రతి మంగళవారం క్షేత్రస్థాయిలో కలిసి సాగు విధానాలు, దిగుబడి, లాభాలు తదితర అంశాలు తెలుసుకొని అభినందిస్తున్నారు.

రెండు ఎకరాల్లో బంతి పూల సాగు :

గంభీరావుపేట మండలం గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం తనకు ఉన్న మూడున్నర ఎకరాల నుంచి రెండు ఎకరాలలో జూలైలో బంతి పూల సాగు చేపట్టారు. ఈ పంట నాటిన 6065 రోజుల నుంచి సెప్టెంబర్ నుండి ప్రారంభమై డిసెంబర్ వరకు కొనసాగుతుంది. ప్రతి 23 రోజుల వ్యవధిలో పూల కోత చేయవచ్చు, ఇది 6075 రోజుల పాటు కొనసాగుతుంది. ఎకరానికి సుమారు 4550 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. రెండు ఎకరాల సాగుకు గాను రైతు రూ. 50 వేల నుంచి రూ. 60వేల వరకు ఖర్చు చేశారు. ఇందులో ఉద్యాన శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులకు కలిపి 50 రాయితీ లేదా ఎకరానికి రూ. 8వేల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రాయితీ అందనుంది. రైతుకు సగటున ఒక్కో కిలో బంతి పూలకు రూ. 60 ధర లభిస్తుంది. దసరా, దీపావళి, శుభకార్యాలు, అయ్యప్ప పూజా కార్యక్రమాలతో ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే ఉంది.

జిల్లా కలెక్టర్ అభినందన..

గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం వరి సాగును వదిలి బంతి పూల సాగు చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు?



పంట ఎన్ని రోజుల్లో చేతికి వస్తుంది? ఎంత ఆదాయం వస్తుంది? అనే వివరాలను రైతు మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. అతడిని శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వరి పంటకు ప్రత్యామ్నాయంగా బంతి పూల సాగు చేయడం అభినందనీయమని కొనియాడారు. మిగితా రైతులు ఆదర్శంగా తీసుకొని తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ పరిశీలనలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్ వన మహోత్సవాన్ని పురస్కరించుకొని తంగళ్ళపల్లి, మండేపల్లి గ్రామాల్లో సర్పంచులు మోర లక్ష్మీరాజం, గాదగోని సాగర్ లు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మోర లక్ష్మీరాజం,గాధగోని సాగర్,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ బండి లక్ష్మణ్,వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మూలమలుపుల్లో....మృత్యుమాటు

-హెచ్చరిక బోర్డులు కరవు

- ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇక్కట్లు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలంలోని 35 గ్రామాల్లోని పలు ప్రధాన రహదారులపై మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి.మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరిగింది. రోడ్డు పక్కన పెరిగిన కంపచెట్లు, పొదలతో మలుపుల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మలుపుల వద్ద అప్రమత్తంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.అతివేగంతో వచ్చే వాహనాలు అదుపుతప్పితే ప్రమాదం తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్లు తడిగా ఉండటంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.ప్రమాదకర మలుపులను అధికారులు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు,రేడియం సూచికలు ఏర్పాటు చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.మూలమలుపుల వద్ద పెరిగిన పొదలను తొలగించి రహదారిని స్పష్టంగా కనిపించేలా చేయాలని ప్రజలు కోరుతున్నారు.ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలోని ప్రమాదకర మూలమలుపులను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

కనగర్తిలో డెంగ్యూ పాజిటివ్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన ఓ విద్యార్థినికి డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు మండల వైద్యాధికారి సురేష్‌కుమార్ తెలిపారు. సదరు విద్యార్థిని హైదరాబాద్‌లో చదువుతుంది. జ్వరంతో బాధపడుతూ ఉండగా సిరిసిల్లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించుకోగా పరీక్షించిన వైద్యులు పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారించారని తెలిపారు. అయితే గ్రామంలో వైద్య బృందం పర్యటించి శుభ్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామస్తులు అందోళన చెందవద్దని పరిశుభ్రత పాటించాలని సూచించారు.

నీట్-పీజీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్-పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు వర్షాభావ పరిస్థితులు, నీట్-పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ, ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్-పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం



నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు. ప్రశ్నపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో నీట్-పీజీ పరీక్ష నిర్వహణకు జేఎన్‌టీయూ కొండగట్టులో 2 పరీక్షా కేంద్రములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో మొత్తం 100 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పిస్తున్నామని, సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ రోగులకు సీఆర్ఆర్‌టీ వరం

-కరీంనగర్ మెడికవర్ వైద్యులు

-సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని రోగులకు సీఆర్ఆర్‌టీతో మెరుగైన ఫలితాలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

అవయవాల పనితీరు దెబ్బతిని ఐసీయూలో చికిత్స పొందుతున్న ప్రాణాపాయ స్థితిలోని రోగులకు కంటిన్యూస్ రీనల్ రీప్లేస్‌మెంట్ థ్రీట్‌మెంట్ (సీఆర్ఆర్‌టీ) ఆధునిక ప్రాణరక్షక చికిత్సగా నిలుస్తోందని కరీంనగర్ మెడికవర్ వైద్యులు తెలిపారు. సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఈ చికిత్స ఆశాకిరణంగా మారుతోందన్నారు.బుధవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఆర్ఆర్‌టీ యంత్రం పనితీరు, వినియోగం, ప్రయోజనాలను వైద్యులు వివరించారు. తీవ్ర అనారోగ్యంతో ఐసీయూలో ఉన్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు ఒక్కసారిగా దెబ్బతినే అవకాశం ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని రోగులకు సీఆర్ఆర్‌టీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ యంత్రం ద్వారా రోగికి అవసరమైన బీపీ మందులను కొనసాగిస్తూనే 24 గంటలపాటు నిరంతరాయంగా డయాలసిస్ నిర్వహించవచ్చని పేర్కొన్నారు. శరీరంలోని వ్యర్థ పదార్థాలు, విషతుల్యాలు, అదనపు ద్రవాలను క్రమంగా తొలగించడం



ద్వారా రోగిపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి కీలక అవయవాలపై అదనపు భారం పడకుండా కాపాడటంతో పాటు అవి కోలుకునే అవకాశాలను సీఆర్ఆర్‌టీ పెంచుతుందని వివరించారు. ముఖ్యంగా బహుళ అవయవాల పనితీరు దెబ్బతిన్న రోగుల చికిత్సలో సీఆర్ఆర్‌టీ కీలకంగా మారిందన్నారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో ఈ ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ పలువురు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులను వైద్య బృందం కాపాడగలిగిందని తెలిపారు.ప్రాణాపాయ పరిస్థితుల్లో రోగులకు సకాలంలో సరైన చికిత్స అందించడం అత్యంత కీలకమని, ప్రజలు సీఆర్ఆర్‌టీ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని వైద్యులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా నివుణులైన వైద్యులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, చంద్రశేఖర్, మహేష్, అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లవాడలో బోర్ మోటర్ ప్రారంభం

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గొల్లవాడలో మంగళవారం సర్పంచ్ మ్యాకల శేఖర్ బోర్ మోటర్ ను ప్రారంభించారు.ఎన్నికల హామీల అమలు లో బాగంగా సొడలమ్మ ఆలయం వద్ద చేతి పంపుకు బోర్ మోటర్ బిగించి ఆలయం తోపాటు బడికి నీటి వినియోగానికి దోహదపడునట్లు శేఖర్ పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా కుల సంఘం అధ్యక్షుడు మానుక శేఖర్ యాదవ్ గ్రామ పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉపేందర్,వార్డ్ సభ్యులు బండ భూమక్క,ఉప్పు మహేష్,కుల సభ్యులు తోక మల్లయ్య, మహిపాల్ రెడ్డి, మల్లయ్య,తిరుపతి,బూతగడ్డ ఆంజనేయులు, మానుక రాజం,సంఘ మొండయ్య, గంగమల్లు,మహేష్, వెంకటేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

20 గుంటల ప్రభుత్వ అక్రమలపై హైదరాబాదులో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపల్ చెందిన 20 గుంటల ప్రభుత్వ భూమి ఎ లాంటి యాజమాన్య హ క్కులు లేకుండా నిర్మా ణాలు చేపట్టారని హైద రాబాద్ ప్రజావాణిలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఫిర్యాదు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీకి చెందిన సర్వేనెంబర్ 138 లో 20 గుంటలకు సంబంధించి ఎటువంటి యాజమాన్య హక్కులు లేకుండా మున్సిపల్ అధికారులతో కుమ్మక్కు అయి, తప్పుడు అనుమ తులతో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ముఖ్య మంత్రితో పాటు, మున్సిపాల్ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ లేఖలు రాయగా, న్యాయ సలహాలు తీసుకొని ,చర్యలు చేపడతామని పేర్కొని 10 మాసాలు గడుస్తున్నప్పాటికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, ప్రభుత్వ ఆస్తులు కాపాడేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో మంగళవారం మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డినోడల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు.

జగిత్యాల వార్త



పదేళ్ల నిరీక్షణకు తెర..!

పోతారం చెరువు భూ నిర్వాసితులకు రూ.48 లక్షల పరిహారం

ఏడుగురు నిర్వాసితులకు అందిన పరిహారం

సమస్య పరిష్కారంతో బాధితుల్లో హర్షం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ నిర్వాసితుల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పోతారం చెరువు నిర్మాణంలో భూములు కోల్పోయిన కోనాపూర్, తిర్మలాపూర్ గ్రామాలకు చెందిన ఏడుగురు భూ నిర్వాసితులకు మొత్తం రూ.48 లక్షల పరిహారం అందింది. చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం చొరవతో పరిహారం మంజూరు కావడంతో బాధిత కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. పోతారం చెరువు నిర్మాణ సమయంలో భూములు కోల్పోయినప్పటికీ పరిహారం అందకపోవడంతో బాధితులు దశాబ్ద కాలంగా అధికారుల చుట్టూ తిరుగుతూ వచ్చారు. సమస్యను పలుమార్లు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా పరిహారం మంజూరు కావడంతో వారి నిరీక్షణకు తెరపడింది. పరిహారం అందజేసిన సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దాదాపు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ నిర్వాసితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని తెలిపారు. రైతులు, భూ నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా నిధులు ఖర్చు చేసినట్లు చెప్పుకున్నప్పటికీ పోతారం చెరువు కోసం భూములు కోల్పోయిన కేవలం ఏడుగురు నిర్వాసితులకు రూ.48 లక్షల పరిహారం అందించడంలో మాత్రం చొరవ చూపలేదని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యకు చొరవ తీసుకుని పరిహారం అందేలా చేసిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంకు భూ నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగురి మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోగురి భూషణ్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, నారాయణగౌడ్, సర్పంచులు గడ్డం జీవన్‌రెడ్డి, కడారి మల్లేశం, ఏనుగుల తిరుపతి, అంజయ్య, గంగమ్మ, శ్రీకాంత్, పీట్ల శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, నేరెళ్ల మహేష్, చిలువేరి ప్రసాద్, జమాల్పూర్ రాజేందర్, దాసరి లక్ష్మణ్, నర్సయ్య, శంకర్, స్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, అజయ్‌గౌడ్, కవ్వం మధు, గోల్కొండ రాజు, రమణరెడ్డి, జలంధర్, నగేష్, మంద శ్రీను, సాయి, రంజిత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

విద్యార్థుల స్వాగతోత్సవాల సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్తజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకకు మంగళవారం డిఎల్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు విద్యార్థుల



నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగభూషణం, శివరామకృష్ణ, కౌన్సిలర్ అరవ లక్ష్మీ,అధ్యాపకులు శ్రీహరి, జె వాసు, రామకృష్ణ, కే.శ్రీని వాస్, విజేందర్రావు,యాకూబు, కృష్ణమోహన్, శ్రీనివాస్,రాజేందర్, నరేం దర్, సలీం, నవనీత, సుష్మ, అశోక్, కుమార్, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

-పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



ఈనెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నీట్ పీజీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకరీంనగర్ లో ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అందులో 1505 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని, వైద్య బృందాన్ని తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాలను ముందుగానే సందర్శించి అక్కడి పారిశుధ్యం, తాగునీరు, ఇతర సౌకర్యాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘనంగా వనమహోత్సవం

-మొక్కలు నాటిన రూరల్ ఇన్ స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టారు. కరీంనగర్ రూరల్ సి ఐ ఏ. నిరంజన్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.దుర్శేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సుమారు 100 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బందితో పాటు సుమారు 250 మంది విద్యార్థులు భాగస్వాములయ్యారు.చెల్లబూత్కూర్ చెరువు కట్టపై ఈత, తాటి మొక్కలు:అదేవిధంగా చెల్లబూత్కూర్ గ్రామంలోని చెరువు కట్టపై పర్యావరణ సమతుల్యత స్థానిక వృత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో సుమారు 100 ఈత, తాటి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు, గౌడ కులస్థులతో పాటు సుమారు 200 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత:

ఈ సందర్భంగా సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

-మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



తిమ్మాపూర్, ప్రభాత వార్త :పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.మంగళవారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటడం ద్వారా మానకొండూర్ నియోజకవర్గంలో వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆవరణలో పలు మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం కారణంగా అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వర్షపాతం అసమతుల్యత వంటి సమస్యలకు పర్యావరణ కాలుష్యం కూడా ఒక కారణమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణ సమతుల్యతను సాధించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, వాటిని కాపాడి పెంచినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.గ్రామపంచాయతీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భూగర్భ జలాల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వన మహోత్సవంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్ , నుస్తులాపూర్ పాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, ఎంపీడీవో నంగునూరు రాజీవ్ మల్హోత్రా, ఎంపీ ఓ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, జి పి ఏపీఎం సంపత్, ఫారెస్ట్ జిల్లా రేంజ్ ఆఫీసర్, డీఆర్ఓ కిరణ్మయి, చైతన్య ఆనంద్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అన్వర్ హుసేన్, మాజీ ఎంపీపీలు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, అల్లాడి రఘునాథరావు, బైరి చంద్రమోళి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుధాకరు శ్రీనివాస్, కమలాకర్, కనకమల్లు, కొండల్ రెడ్డి, అంకూస్,పోతుగంటి శ్రీనివాస్, శ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, మాత్మ నగర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దికుంటలో వనమహోత్సవం



మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని మద్దికుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిం చారు. ముందుగా గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిల్లా శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

రాష్ట్రస్థాయి పోటీలలో కోరా విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాకెట్‌బాల్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో కోరా హైస్కూల్ బాలికలు ప్రథమ స్థానం సాధించి, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారనీ కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలోమంగళవారం పేర్కొన్నారు.పాఠశాల చైర్మన్ మహిల్‌పాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగాల సంతోష్ రెడ్డి లు విజేతలను అభినందించారు. విద్యార్థినులు జాతీయ స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల యజమాన్యం విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు.

ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల హామీల అమలును కోరుతూ స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు,ఖాళీ పర్సులతో నిరసన ప్రదర్శన మంగళవారం కరీంనగర్ లో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా విద్యార్థినులకు స్కూటీలు, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, విద్యా భరోసా కార్డులు,పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయడంలో విఫలమైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆరోపించారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వనమహోత్సవం



మానకొండూర్, ప్రభాతవార్త: మండలంలోని కెల్లెడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమాన్ని సర్పంచ్ ఆడెపు రజిత విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కెల్లెడు ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ ఆడెపు రజిత విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మానవ మనుగడ కోసం, భవిష్యత్ తరాల కోసం మన గ్రామంలోని ప్రతి ఒక్కరు రెండు నుండి ఐదు మొ క్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సహదేవ్, వార్డు సభ్యులు కొలాని తిరుమల శ్రీనివాస్, పాఠశాల చైర్ పర్సన్ కొలాని సరోజన ఓదెలు, ప్రధానోపాధ్యా యులు మల్లయ్య, అంగన్వాడీ టీచర్ ఆడెపు స్వరూపరాణి, ఆశ వర్కర్ ఏరుకొండ రమ,సీ ఏ పెండోట శ్రీలత, పంచాయితీ కార్యదర్శి గసికంటి తిరుమలేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ పెండ్యాల తిరుపతి, కారోబార్ కాంపెల్లి రాజ్ కుమార్, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ ప్రగతే ధ్యేయం

మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి పొన్నంను కలిసి నిధుల హామీ సాధించిన వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



హుజురాబాద్ మున్సిపాలిటీ సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రత్యేక చొరవ చూపారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పన,ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన అభివృద్ధి నిధులు కేటాయించాలని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ప్రణవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం కలిసి వినతిపత్రం అందజేసింది. సైదాపూర్ మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వొడితల ప్రణవ్ బృందం, హుజూరాబాద్ పట్టణంలో చేపట్టాల్సిన అత్యవసర అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. వొడితల ప్రణవ్ విజ్ఞప్తిపై మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే సానుకూలంగా స్పందించారు.హుజూరాబాద్ మున్సిపాలిటీ రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అభివృద్ధి పనులకు తప్పకుండా తగిన నిధులు విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రభుత్వ సహకారం కోసం ముందుండి నడిపిస్తున్న ప్రణవ్ నాయకత్వాన్ని స్థానిక పాలకవర్గం, ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, వైస్ చైర్‌పర్సన్ అంజలి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మరి జమ్మికుంట మున్సిపాలిటీ పరిస్థితి ఏంటి...?

హుజూరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ పెద్దల నుంచి నిధుల హామీ సాధించిన నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.. అదే రీతిలో జమ్మికుంట మున్సిపాలిటీ సమస్యలపై కూడా దృష్టి సారించాలని స్థానిక ప్రజలు, మున్సిపల్ కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం వంటి కనీస మౌలిక వసతుల సమస్యలు పేరుకుపోయాయని, అలాగే మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులకు సకాలంలో జీతభత్యాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో అత్యంత కీలకమైన జమ్మికుంట పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణవ్ చొరవ చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. హుజూరాబాద్ మాదిరిగానే మంత్రులు, ప్రభుత్వ పెద్దలను కలిసి జమ్మికుంటకు కూడా ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయించాలని, కార్మికుల జీతాల సమస్యను పరిష్కరించేలా సహకరించాలని వేడుకుంటున్నారు. ప్రణవ్ ప్రత్యేక చొరవ తీసుకుంటేనే 30 వార్డుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని, జమ్మికుంట అభివృద్ధి బాట పడుతుందని స్థానికులు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ఈనెల 27న బీసీ పోరుబాట2

కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

బీసీ టైమ్స్,జన అధికార సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27న హైదరాబాద్‌లో బీసీ పోరుబాట2 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీల హక్కులు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, అభివృద్ధి తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చించనున్నారని తెలిపారు.సీనియర్ ఐపీఎస్ అధికారి, బీసీ సంక్షేమానికి సంబంధించిన అంశాలపై రచనలు చేస్తున్న పరికిపండ్ల నరహరి రచించిన" ది ఓబీసీ పోరుబాట2" పుస్తకాన్ని ఈ కార్యక్రమంలో ఆవిష్కరించనున్నారు. బీసీల సమస్యలు, హక్కులు, భవిష్యత్ కార్యాచరణపై ఈ పుస్తకం ద్వారా అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి బీసీ టైమ్స్ సూర్య రావు, చాగండ్ల నరేంద్రనాథ్, చేరాల నారాయణ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమానికి సంబంధించిన పలుముఖ్యమైన అంశాలపై ప్రసంగాలు, చర్చలు నిర్వహించనున్నారు.27న గురువారం ఉదయం 10:00 గంటలకు వేదిక రవీంద్రభారతి,లక్డికాపూల్ హైదరాబాద్.బీసీ వర్గాల ప్రతినిధులు, మేధావులు,ప్రజాసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, పాత్రికేయులు బీసీ ఉద్యమాన్ని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



ఘనంగా హరితహారం

కమలాపూర్, ప్రభాతవార్త:



ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమలాపూర్ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజిత, కవిత, శారద,



చంద్రశేఖర్, సరోజన, కుమార్, శోభ, యామిని, జనార్దన్, సురేందర్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.గూడూరులో...అదేవిధంగా గూడూరు గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద సర్పంచ్ బండి వనజ కళాధర్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శి స్వప్న రెడ్డి సమక్షంలో సర్పంచ్, కార్యదర్శి మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలి. పచ్చదనం పెరిగితేనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందుతుంది. డబుల్ బెడ్ రూమ్ కాలనీని ఆదర్శ హరిత కాలనీగా తీర్చిదిద్దుతాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మక్క, గ్రామస్థులు పాల్గొన్నారు. "మొక్క నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో కార్యక్రమం ముగిసింది.

వీణవంక సొసైటీ చైర్మన్ ఈ సారైనా బిసి లకు దక్కేనా?

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవికి తీవ్రపోటి నెలకొనగా,ఈ సారైన బిసి సామాజిక వర్గానికి చైర్మన్ పదవి దక్కేనా అని బిసి సామాజిక వర్గాలు చర్చించుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సొసైటీలను నామినేటెడ్ పద్ధతిన చైర్మన్ లు,డైరెక్టర్ లను నియామక ప్రక్రియను కొనసాగిస్తున్నది.అందులో భాగంగా వీణవంక సొసైటీకి బిసి సామాజిక వర్గంతో పాటు ఇతర వర్గాల వారు పోటీ పడుతున్నారు.కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నే వీణవంక సొసైటీకి కోట్లలో ఆదాయం వస్తుంది. ప్రతి ఖరీఫ్ సీజన్ లో వరి దిగుబడి వీణవంక సొసైటీ నుండి ఒక లక్ష 25 వేల మెట్రిక్ టన్నులు వస్తుంది.అదే విధంగా రబీ సీజన్ కు పంట దిగుబడి 90 వేల మెట్రిక్ టన్నులు వస్తుందని అధికారులు సూచిస్తున్నారు. దీంతో సొసైటీ రైతులకు పంట రుణాలు,గోల్డెన్ రుణాలు,వ్యవసాయ పని ముట్లకు రుణాలు అందిస్తున్నది.అందుకే నాయకుల మధ్య పదవి కోసం తీవ్ర పోటీ పెరిగిపోయింది. ప్రాథమిక



వ్యవసాయ సహకార సంఘాల ఆవిర్భావంలో భాగంగా వీణవంక మండలము లో నర్సింగాపూర్, చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లి లు ఏర్పడ్డాయి. ఈ సంఘాలకు జరిగిన ఎన్నికలలో అత్యధికంగా సభ్యులు రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారినే ఎన్నుకొన్నారు. అప్పటి ప్రభుత్వం సంఘాలకు వ్యవభారం తగ్గించాలనే ఉద్దేశ్యముతో మండలము లోని మూడు సొసైటీ లను నర్సింగపూర్ వీణవంక సొసైటీ లో విలీనం చేశారు.ఈ సొసైటీ కి జరిగిన ఎన్నికల్లో అత్యధిక సభ్యత్వం కలిగిన యాదవ,గౌడ,ముదిరాజ్ లున్నప్పటికీ రెడ్డి సామాజిక వర్గం వారే చైర్మన్లు గా కొనసాగరని బి సి వర్గాలు ఆరోపిస్తున్నారు. ఈ సారైన హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సొసైటీ చైర్మన్ పదవిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి బిసి లకు దక్కేలా కృషిచేయాలని బిసి వర్గాల వారు కోరుతున్నారు.

హుజూరాబాద్ వార్త



గంజాయి,మత్తుపదార్థాలను అరికట్టడంలో ప్రజలు సహకరించాలి

రూరల్ సి ఐ పులి వెంకట్

వీణవంక, ప్రభాతవార్త:



గ్రామములో గంజాయి, మత్తుపదార్థాల వినియోగాన్ని అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్సై ఆవుల తిరుపతి లు అన్నారు. మంగళవారం వీణవంక మండలము కోర్కల్ గ్రామానికి సీఐ,ఎస్సై లు తమ సిబ్బంది సైక్లింగ్ చేస్తూ చేరుకొన్నారు. ఈ సందర్భంగా గ్రామములో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా వుంటూ,అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్,లింకులను నమ్మవద్దన్నారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 నంబర్ కాల్ చేయాలని కోరారు. అంతే కాకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా దర్శించాలన్నారు.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు చూడాలన్నారు.ప్రజలు గ్రామాల్లో బాల్య వివాహాలు ప్రోత్సహించ వద్దన్నారు.గ్రామములో ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలు జరిగినా,ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా వెంటనే 112 కు డయల్ లేదా స్థానిక పోలీసులకు సమాచారమి వ్వాలన్నారు. యువతకు సామాజిక భాద్యతపై అవగాహన కల్పించారు. ఈ సమావేశం లో గ్రామ సర్పంచ్ పూద రి రమ్య అనిల్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ యార్డుకు సెలవు

మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈద్‌ఏమిలాద్‌ఉన్ నబీ పండుగ సందర్భంగా నేడు బుధవారం జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు ఒక్క రోజు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ 27న గురువారము రోజున మార్కెట్ పునఃప్రారంభం అగుననీ తెలిపారు. కావున ఇట్టి సందర్భములను పురస్కరించుకొని బుధవారం ఒక్క రోజు ప్రభుత్వ సెలవు కావున మార్కెట్ యార్డు బందు ఉండగలదనీ రైతు సోదరులు గమనించి తమ వ్యవసాయ ఉత్పత్తులను ఈ సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డునకు తరలించవద్దని కోరారు.

ప్రతిఒక్కరూ మొక్కలునాటి సమరక్షించాలి

గ్రామ సర్పంచ్

వీణవంక, ప్రభాతవార్త:



ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయన్నాడు. వనమహోత్సవ కార్యక్రమములో భాగంగ మంగళవారం బొంతుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల మైదానంతో పాటు ఇతర ప్రాంతాల్లో గ్రామ సర్పంచ్ బావు సంపత్ తో పాటు పాలక వర్గం, పంచాయితీ కార్యదర్శి, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు.

ఓటర్ల జాబితాపై 27న వార్డు సభలు

ఎస్ఐఆర్ ముసాయిదాపై అభ్యంతరాలకు అవకాశం

ఫారం-6, 7, 8 స్వీకరణకు ఏర్పాట్లు

54,534 మంది ఓటర్లకు నోటీసులు.. పత్రాలు తీసుకోవాలి

అర్హులైన ఒక్క ఓటరూ జాబితాలో మిగలొద్దు: అరుణశ్రీ

గోదావరిఖని,ప్రభాత వార్త:



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా ఈ నెల 27న రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో వార్డు సభలు నిర్వహించనున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లను చదివి వినిపించడంతోపాటు అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ ప్రక్రియపై అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మంగళవారం అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో వార్డు అధికారులు, వార్డు సహాయకులు, బీఎల్ఓ సూపర్‌వైజర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ.. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు వార్డు సభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముసాయిదా జాబితాపై ప్రజలు తమ అభ్యంతరాలను తెలియజేయడంతోపాటు ఫారం-6, 7, 8లను సమర్పించవచ్చని పేర్కొన్నారు.రామగుండం నియోజకవర్గంలో గత జాబితా ప్రకారం 2,13,990 మంది ఓటర్లు ఉండగా.. ఎస్ఐఆర్ ముసాయిదాలో 1,83,233 మంది పేర్లు మాత్రమే ఉన్నాయని అరుణశ్రీ తెలిపారు. అంటే 30,757 మంది ఓటర్ల పేర్లు ముసాయిదాలో లేకపోవడం గమనార్హమన్నారు. దీనిపై పెద్ద సంఖ్యలో అభ్యంతరాలు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.నో మ్యాపింగ్ కింద 5,500 మంది, అనామలీస్ కింద 49,034 మంది.. మొత్తం 54,534 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సంబంధిత ఓటర్ల నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తీసుకుని పరిశీలించాలని సూచించారు. నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేసి అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వార్డు సభల కోసం డివిజన్ల వారీగా ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాలు, వినాయక మండపాలు, దేవాలయాల సమీప ప్రాంతాలు, కమ్యూనిటీ భవనాలు తదితర ప్రాంతాలను సభల నిర్వహణకు ఎంపిక చేశారు. ఓటర్లు తమ డివిజన్‌కు కేటాయించిన కేంద్రానికి వెళ్లి ముసాయిదా జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు.ముసాయిదా జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా, అర్హతకు సంబంధించిన అభ్యంతరాలున్నా వార్డు సభల్లో అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు.సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల తహసీల్దార్లు రవీందర్, ప్రసాద్, సునీత తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్

హనుమంతునిపేటలో ఘనంగా వన మహోత్సవం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, చెట్లను నరకడం కాకుండా పెంచడం అలవాటు చేసుకోవాలని హనుమంతునిపేట గ్రామ సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన ఆధ్వర్యంలో గ్రామ శివారు ప్రాంతంలో 200 కి పైగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా



గ్రామస్తులకు మొక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రామ పెద్దలు, యువకులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు.

కళాకారుడి కుటుంబానికి అండగా బిఆర్ఎస్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని కూనారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జానపదకళాకారుడు,,ఉగ్గే తిరుపతి సోమవారం అనారోగ్యంతో మరణించాడుమంగళవారం మండల మాజీ జెడ్పిటిసి మాజీ మండల అధ్యక్షుడు వంగల తిరుపతిరెడ్డి నూనెటి సంపత్ యాదవ్ లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు మృతుని కుటుంబాన్ని.. పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ మంతెన రాజయ్య ఉప సర్పంచ్ బోడకుంట్ల తిరుపతి మాజీ ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్ : ప్రభాతవార్త:



మండలంలోని జాఫర్ ఖాన్‌పేట్ గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణి గ్రామ సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్. ప్రజలకు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో జి పి ఓ రజిత, కార్యదర్శి శంకర్, వార్డ్ సభ్యులు చిన్న,రాజ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు బాబా,సదానందం, ఉమ్మయ్య, కిరణ్ లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం కనగర్తి గ్రామ పరిధిలోని కందులపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్ కుమారుడు అభిలాష్-రోషిణి వివాహ రిసెప్షన్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వివాహ రిసెప్షన్‌కు పెద్దపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులతో పాటు పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, వివిధ వర్గాల ప్రముఖులు,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీపీలు వేముల రామ్మూర్తి, గోపగాని సారయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమసాగర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కొలనూరు సర్పంచ్ పల్లె కనకయ్య, మాజీ సర్పంచ్ దిల్లీ శంకర్, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, మల్లన్నగుడి చైర్మన్ చీకట్ల మొండయ్య తదితర నాయకులు, బంధుమిత్రులతో రిసెప్షన్ వేడుకలు సందడిగా సాగాయి.



పెద్దపల్లి వార్త



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి ఎం. అక్షిత్‌కుమార్ ప్రతిభ కనబరిచాడు. అండర్16 బాలుర లాంగ్‌జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అక్షిత్ కుమార్ పాల్గొననున్నాడు.విద్యార్థి ప్రతిభ పై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించి పాఠశాలకు, సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థికి శిక్షణ అందించిన కోచ్ సత్యంను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న సిపిఐ చలో ఢిల్లీ

కామ్రేడ్ తాళ్లపల్లి లక్ష్మణ్

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో రాష్ట్రం అంతట ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు చేపట్టడం




దేశవ్యాప్తంగా రాజకీయ ప్రచారం పాదయాత్రలకు సిపిఐ పార్టీ పిలుపునిచ్చిందని ఆయన అన్నారు అదేవిధంగా భారతదేశం ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశాబ్దం క్రమంగా ఆందోళన నిరాశ మరియు పెరుగుతున్న కష్టాలకు దారితీసింది ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి,ఉపాధి,సంక్షేమం, సుపరిపాలన మరియు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది కానీ దానికి బదులు దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేని ద్రవ్యోల్బణం ధరల పెరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుచించుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తతలను ఎదుర్కొంటుంది అయినప్పటికీ మోదీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానం కావాలని కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాల వైపునకు మళ్ళిస్తున్నారు సామాన్య పౌరుల రోజువారీ సమస్యలను పరిష్కరించడానికి బదులుగా బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ పదే పదే మతపరమైన ధ్రువీకరణ మానసిక విజ్ఞప్తులు సృష్టించబడిన వివాదాల వైపు మొగ్గు చూపుతున్నాయి జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి మతాన్ని వాడుకుంటున్నారు వైఫల్యాలను దాచడానికి ద్వేషాన్ని ప్రోత్సహిస్తున్నారు ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన సమస్య నుండి దృష్టిని మళ్ళించడానికి విభజనను ప్రోత్సహిస్తున్నారు. ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని, ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని, సార్వత్రిక విద్య ఆరోగ్యం అందుబాటులోకి రావాలని, మహిళా రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలి, పంటలకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలి, కార్మికుల హక్కులను పరిరక్షించాలి, బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించాలి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి,దళిత ఆదివాసీలపై ఆకృత్యాలను దాడులను నిలిపేయాలని ఈ పాదయాత్రలు సెప్టెంబర్ 2026 సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబోయే "బద్లావ్ జరూరి హై" ర్యాలీతో ముగుస్తాయి సెప్టెంబర్ ఒకటిన్న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు

కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతోకొనసాగింది, శ్రావణమాసం పురస్కరించుకొని మంగళవారం స్వామివారికి ప్రీతికరమైన రోజు అయినందు సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వేలాదిగా కొండపైకి తరలివచ్చి పుష్కరిణిలో పుణ్యా స్నానాలు ఆచరించి అనంతరం శ్రీస్వామివారి దర్శనానికి బారులు



తీరారు, ఉదయం నుండి కొనసాగిన భక్తుల దర్శనాలు సాయంత్రం వరకు కొనసాగాయి, దీంతో ఆలయంలోని క్యూ లైన్లు నిండిపోగా, అనేకమంది భక్తులు ఆలయ ఆవరణ నుండి వరుసలో నిలబడ్డారు, ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతో పాటు ఆలయ క్షేత్రపాలకుడైన బేతల స్వామి వారి ఆల్నయ తోపాటు శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు, ఈ సందర్భంగా భక్తుల రద్దీ కి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.

ప్రతి ఇంట మొక్కలను నాటాలి

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రతి ఇంట మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ పిట్టల వెంకటేష్ ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్ లు చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఒలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, ముద్దం రాజేశ్వరి తిరుపతి, వడ్లూరి అజయ్ కుమార్ తోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మల్యాల ఆల్ఫోర్స్‌లో ఘనంగా ఓనం వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం ఓనం పండుగను ఘనంగా నిర్వహించారు, పూల పండుగ గా పేరుగాంచిన ఈ ఓనం పండుగ సందర్భంగా ఉపాధ్యాయులు పూల గుత్తులతో అలంకరించారు. పాఠశాల విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి ఈ అలంకరణకు మరింత శోభను చేకూర్చారు, అంతేకాకుండా, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో పలువురుని ఆకట్టుకున్నారు, వేడుకల సందర్భంగా, ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను జరుపుకోవడం ద్వారా విద్యార్థులు సేదతీరి, నూతన శక్తితో చదువుపై దృష్టి సాధిస్తానన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం నరసింహుల పల్లె గ్రామానికి చెందిన నేరెళ్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకులు బొంగరం జనార్దన్ రెడ్డి లు రాజీనామా ప్రకటించారు. అనివార్య కారణాలవల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో మదర్ తెరిసా జయంతి వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:



సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో మదర్ తెరిసా జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ వినోద్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. మదర్ తెరిసా చూపిన ప్రేమ, సేవ, దయ, కరుణ, మానవతా విలువలను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఫాదర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, పేదలు, అనాథలు మరియు నిరుపేదల కోసం మదర్ తెరిసా చేసిన సేవలు ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. ఆమె సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటాలని విద్యార్థులకు సందేశమిచ్చారు.విద్యార్థులు మదర్ తెరిసా జీవిత విశేషాలను, సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ తమ ప్రసంగాల ద్వారా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీ మల్లికార్జున స్వామి (దుబ్బ మల్లన్న) దేవాలయ ఆవరణంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటాలని తల్లి జన్మనిస్తే చెట్టు పునర్జన్మనిస్తుందని గుర్తు చేశారు ప్రస్తుత కాలుష్య వాతావరణంలో మన ఇంటి చుట్టూ ఎన్ని మొక్కలు ఉంటే అంత గాలివీస్తుందని తద్వారా మనం ఆరోగ్యకరంగా ఉంటామని అందుకోసమే విధిగా ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణంలో పండ్ల మొక్కలు గాని పూల మొక్కలు గాని నాటి మీరు మీ కుటుంబమే కాకుండా మట్టుపక్కల వారు కూడా ఆరోగ్యకరంగా ఉండేలా చెట్లు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్,కౌన్సిలర్లు దేవాలయ చైర్మన్ ముద్దమల్ల రవి, కమిటీ సభ్యులు, సైదాబాద్ సర్పంచ్ రాజారాం శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ ఐ భాస్కర్,వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,కార్యాలయ సిబ్బంది, ఆర్ పి లు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

జిల్లా స్థాయి చెక్ మేట్ చెస్ పోటీలో

విజేతగా నిలిచిన సిద్ధార్థ స్కూల్ విద్యార్థి ఆకుల శౌర్య

సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి ,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 23న జిల్లా స్థాయి చెక్ మేట్ చెస్ పోటీలు నిర్వహింపబడ్డాయి. ఆ చెక్ మేట్ చెస్ పోటీలలో చొప్పదండి సిద్ధార్థ హై స్కూల్ లో ఆరవ తరగతి చదువు తున్న విద్యార్థి ఆకుల శౌర్య పాల్గొని తన ప్రతిభను చూపించి 5 పాయింట్ లకు 5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో విజేతగా నిలిచాడు.ఈసందర్భాన్ని పురస్కరించుకొని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థిని అభినందించారు.క్రీడలు మానసిక ఆనందాన్ని కలిగించడమే కాక మేధస్సును పెంపొందించడంలో కూడా తోడ్పడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో పురోగతిని సాధించాలని సూచించారు.స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తదితరులు విద్యార్థిని ప్రశంసించారు.

ఓబులాపూర్ జడ్పీ హైస్కూల్ లో వనమహోత్సవం

మల్యాల , ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని ఓబులాపూర్ జడ్పీ హైస్కూల్ లో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, గ్రామ సర్పంచ్ గ్యాదం కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలను నాటారు, కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర చారి, ఉప సర్పంచ్ పొన్నం మల్లేశం గౌడ్, పంచాయతీ కార్యదర్శి కిరీటి, ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజా గౌడ్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలకు సైనిక్ స్కూల్ కాడేట్స్

చొప్పదండి,ప్రభాతవార్త:



రెండురోజుల పాటు జె ఎన్ ఎస్ స్టేడియం హన్మకొండ లో ఈ నెల 26, 27 తేదీలలో జరిగే 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ (సౌత్ జోన్)వివిధ కేటగిరీలలో జరిగే జావీలైన్ త్రో, 100మీ, 200మీ, 400మీ, లాంగ్ జంప్, హై జంప్ పోటీలలో పాల్గొనుటకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ పాఠశాల, రుక్మాపూర్, చొప్పదండి మండలం నుంచి ఎంపికైన12 మంది కాడేట్స్, పి ఇ టిలు సుమన్, విక్రమ్, ఆర్మీ సిబ్బందిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా దత్త, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ ప్రమోద్‌రాజ్ లు అభినందిస్తూ, బుధవారం నుండి జరిగే పోటీలలో పాల్గొని, గెలుపొంది, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేసారు.

స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని ఫోటో ముద్రించాలి

బిజెపి మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి : ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను ముద్రించాలని బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు.చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డులల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వం అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దేశ ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ ఫోటో పెట్టకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోతో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారని.ఒక దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టకపోవడం శోచనీయమన్నారు. దేశంలో వివిధ పార్టీలు పాలించే రాష్ట్రంలో సైతం మోడీ ఫోటో పెడుతున్నారని.



తెలంగాణలో మాత్రం మోడీ ఫోటో పెట్టకపోవడం చాలా బాధాకరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయక కేంద్రం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలను తమ పథకాలు అని చెప్పుకొని పేరు మార్చి ఫోటో మార్చడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి మోడీ ఫోటోలు స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రచురించాలన్నారు.

విదేశీ కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన

- పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆక్రమణ కలుపు మొక్క నియంత్రణ, అవగాహన కార్యక్రమాన్ని ఈకో పాన్ సొసైటీ, తెలంగాణ అటవీ శాఖ సంయుక్త సహకారంతో మంగళవారం నిర్వహించారు. విదేశీ ఆక్రమణ కలుపు మొక్కల వ్యాప్తి వల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థ తీవ్ర ముప్పును ఎదుర్కొంటోందని, వీటిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ విదేశీ కలుపు మొక్కల ప్రభావం వల్ల అటవీ ప్రాంతాలు, వ్యవసాయ భూములు, స్థానిక నీటి వనరులు క్రమంగా దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మొక్కలు నేలలోని సారాన్ని పిండేసి స్థానిక జాతులకు చెందిన చెట్లు, మొక్కలు పెరగకుండా అడ్డుకుంటాయని వివరించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడంతో పాటు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ



పరిసరాలు, ప్రజా స్థలాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఆక్రమణ కలుపు మొక్కల గుర్తింపు, తొలగింపు ప్రక్రియను ప్రాధాన్యత క్రమంలో చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈకో పాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మెట్టు సాయి సంపత్, రాష్ట్ర సమన్వయ కర్త తలారి విక్రమ్, మున్సిపల్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్స్, ప్రజలు పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్తు కోసమే వన మహోత్సవం

- ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతర సహకారంతో బృహత్కర కార్యక్రమాలు
- ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు

బోయిన్‌పల్లి, ప్రభాత వార్త ;

భావితరాల భవిష్యత్తు కోసమే వన మహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు బోయినపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ నల్లమోహన్ తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భావి భారత పౌరుల బంగారు భవిష్యత్తు కోసం ప్రకృతి పరిరక్షణను ప్రధాన ధ్యేయంగా ఎంచుకుని, స్వచ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు కానుకగా అందించడమే లక్ష్యంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత



ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నిరంతర సహకారంతో పట్టణంలో పచ్చదనాన్ని పెంచడమే ధ్యేయంగా వివిధ ప్రణాళికలతో కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. బోయినపల్లి గ్రామాన్ని పచ్చని గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు వచ్చి ఈ వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోహన్, ఏపీవో సబిత, కార్యదర్శి అనిల్, నాయకులు మెరుపుల జలంధర్, వాసాల శ్రీనివాస్, వార్డు సభ్యులు దూస శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

భాస్కర్ కు సాహితీ పురస్కారం

చందుర్తి: ప్రభాతవార్త

ప్రముఖ కవి, రచయిత, అనువాదకుడు, బహుభాషావేత్త, 42 సాహితీ సంపుటాల సృజనకర్త డా. నలిమెల భాస్కర్ కు డా. దేవులపల్లి రామానుజరావు 109వ జయంతి సందర్భంగా సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమం సాహితీవేత్తలు, విద్యార్థులు, యువత, అభిమానుల సమక్షంలో ఆత్మీయంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. డా. నలిమెల భాస్కర్ సాహిత్యం, కవిత్వం, అనువాద ప్రక్రియలపై చేసిన సుదీర్ఘ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ప్రసంగాన్ని సభికులు ఆద్యంతం నిశ్శబ్దంగా, ఆసక్తిగా ఆలకించడం ఆయన సాహితీ సాధనకు, భావవ్యక్తీకరణకు ఉన్న విలువకు నిదర్శనంగా నిలిచింది. తన సాహితీ ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ"నా బాటలో నడుస్తున్న మరో బాటసారి డా. పెరుక రాజు" అని భాస్కర్ గుర్తుచేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా డా. నలిమెల భాస్కర్ రచించిన"శిరసెత్తిన శిఖరాల్ము గ్రంథంపై డా. పెరుక రాజు రాసిన సమీక్ష పత్రిక లో ప్రచురితమైంది. ఈ విషయాన్ని సభలో పలువురు సాహితీవేత్తలు అభినందించారు.పురస్కార ప్రదానోత్సవాన్ని పురస్కరించుకొని"మై గిఫ్ట్ సంస్థ తరఫున డా. నలిమెల



భాస్కర్‌ను కార్యక్రమానికి హాజరైన అతిథుల చేతుల మీదుగా ఆత్మీయంగా సత్కరించారు.తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు, పరిషత్తు ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డా. ఏ. సిల్మానాయక్, ప్రముఖ రచయిత, బహుభాషావేత్త డా. పొన్నం రవిచంద్ర, సినిమా డైరెక్టర్, కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్ లాల్, డా. ఆర్మీ అధికారి పెరుక రాజు, అన్నవరం దేవేందర్, ఎన్ సత్యనారాయణ, కూకట్ల తిరుపతి, ఎన్. సావిత్రి, ఎ రాజేశ్వరి, బి.వి.ఎన్. స్వామి, మద్ది కుంట లక్ష్మ ణ్, చంద్రయ్య శివన్న, నిజాం కళాశాల, పరిషత్తు కార్యక్రమాల సమన్వయకర్త రింగు రామమూర్తితో పాటు పలువురు సాహితీవేత్తలు, విద్యార్థులు, యువత, అభిమానులు పాల్గొన్నారు.

దొంగల బీభత్సం తాళం వేసిన ఇళ్లలో చోరీ

నిమ్మపల్లిలో ఘటన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో తాళం వేసిన నాలుగు ఇళ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామంలోని కుంచం రాజు ఇంట్లో బంగారి కమ్మలు, ముక్కుపుడకలు, రూ.10వేల నగదు, తోకల లత ఇంట్లో 6 తులాల వెండి పట్టీలు,15 గురజాల బంగారు కమ్మలు, సూర మహేందర్ ఇంట్లో 2 తులాల వెండి మొలతాడు, 2 గురుజల బంగారు ముక్కుపుడక గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి చొరబడి దొంగతనం జరిగినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేములవాడ వార్త

సనుగుల గ్రామంలో మెగా ప్లాంటేషన్

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా సోమవారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో పదివేలకు పైగా మొక్కలను నాటారు. సర్పంచి బొడిగ లావణ్య అనిల్ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో రాజయ్య. ఉపసర్పంచి స్వామి. టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు. పంచాయతీ కార్యదర్శి అని. ఫీల్డ్ అసిస్టెంట్ కమలాకర్. వార్డ్ సభ్యులు పాల్గొన్నారు,

రోడ్డు భద్రతపై విద్యార్థులతో అవగాహన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని నిజామాబాద్ గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొలనూర్ మార్గదర్శి పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ఎస్ఐ రామ్మోహన్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు నాటకీయ రూపంలో హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాధాన్యత, ర్యాష్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్ అనర్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటించడం వలన ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. ఇక్కడ సర్పంచ్ శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజుయాదవ్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

చందుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నాటిన మొక్కలను సంరక్షించాలని చందుర్తి ఎంపీడీవో రాధ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో మంగళవారం వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లను నరకడం వలన పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు, గ్రామపంచాయతీ పాలకవర్గం, సిపలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జీవ ఎరువుల వినియోగంతోనే నేల ఆరోగ్యం రక్షణ

ముత్తారం మండల వ్యవసాయ అధికారి జే.అనుష

మైదంబండ రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త:

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవ శిలీంద్ర నాశనులు, జీవ ఎరువులు, సహజ కీటక నాశనులను వినియోగించాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జే.అనుష తెలిపారు. మంగళవారం ముత్తారం మండలంలోని మైదంబండ రైతు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మా) ఆధ్వర్యంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పంటల్లో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు. జీవ శిలీంద్ర నాశనులైన ట్రైకోడెర్మా విరిడీ, సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్, జీవ ఎరువులైన పీఎస్‌బీ, అజోస్పైరిలం, సహజ కీటక నాశనిగా వేపనూనె వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్)లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, నానో యూరియా వినియోగం, ఆయిల్‌పామ్ సాగు, ఆరుతడి పంటల సాగు అంశాలను వివరించారు. అనంతరం పశువుల పేడలో ట్రైకోడెర్మా విరిడీని



కలిపే విధానాన్ని రైతుల సమక్షంలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. జీవ ఆధారిత ఉత్పత్తుల వినియోగం ద్వారా రసాయనాల వినియోగాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసినా లేదా సొంతంగా సిద్ధం చేసుకున్నా ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమానికి రైతులు తప్పనిసరిగా హాజరై శాస్త్రవేత్తలతో సందేహాలు నివృత్తి చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బి శశిధర్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పరిధిలోని పలు సమస్యలు పరిష్కరించాలని జిఎంకు వినతి

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ మంగళవారం ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో జీఎం సుంకరి మధుసూదన్ కు వినతిపత్రం అందజేశారు.గ్రామ ప్రజలు, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరిష్కరించాలని కోరారు.ముఖ్యంగా,పన్నూర్ సెంటర్, శ్రీలంక కోటర్స్ వద్ద ఉన్న సింగరేణి బస్‌షెల్టర్లలో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారిందని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడంతో పాటు దోమల బెడద పెరుగుతోందని పేర్కొంటూ, వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగేవకీల్‌పల్లె, విద్యానగర్ ప్రాంతాల్లోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలో సరైన చాంబర్లు లేకపోవడంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని అవసరమైన చోట చాంబర్లు ఏర్పాటు చేసి, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి శాశ్వత పరిష్కారం చూపాలని పన్నూర్ సెంటర్ నుంచి ఏఎల్‌పీ మైన్ వరకు, అలాగే గ్రామంలోని ప్రధాన రహదారులు, కూడళ్లలో రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక సింగరేణి కార్మికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ ప్రజలు, సింగరేణి కార్మికుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఒగ్గు కళాకారునికి రాష్ట్ర స్థాయి పురస్కారం

రామగిరి ప్రభాతవార్త పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు చీర్ల మల్లయ్య లకు ఒగ్గు కథలో రాష్ట్ర స్థాయి పురస్కారం ప్రదానం చేయడం జరిగింది. తెలంగాణ జానపద కళా వారసత్వంలో విశిష్ట స్థానాన్ని కలిగిన ఒగ్గు కథ కళారూపానికి, దాని కళాకారులకు గౌరవం కల్పించే ఉద్దేశంతో"ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్" కార్యక్రమం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ వ్యాప్తంగా ఎంపికైన 25 మంది ప్రముఖ ఒగ్గు కథ కళాకారులను వారి కళా సేవలు, అంకితభావం తరతరాలుగా ఒగ్గు కథను పరిరక్షిస్తూ వస్తున్న కృషికి గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఒగ్గు కథ చరిత్రలో ఈ కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా అతిథులందరూ 25 మంది ఒగ్గు కథ కళాకారులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర, ఆధ్యాత్మికత మరియు ప్రజల జీవన



విధానాన్ని తరతరాలకు చేరవేస్తున్న ఒగ్గు కథ కళాకారులను గుర్తించి గౌరవించడం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఒగ్గు కథ వంటి సాంప్రదాయ కళారూపాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా"గాడ్స్ ఇన్ ది వాయిస్ అనే ఒగ్గు కథపై రూపొందించిన తొలి డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కుమార స్వామి, సెలక్షన్ కమిటీ హెడ్ సింగారపు రాజ్ కుమార్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు బలగం సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ వెంకట రమణ, మెచినేని శ్రీనివాసరావు, జ్యోతి రెడ్డి ఫౌండేషన్;; డాక్టర్ రావుల కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్;ప్రొఫెసర్ జోలీ పుతుశ్శేరి, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

వ్యవసాయ సహాయ సంచాలకురాలు ఎన్.అంజని

ఫెర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

ముత్తారం, ప్రభాతవార్త: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సహాయ సంచాలకురాలు ఎన్.అంజని హెచ్చరించారు. మంగళవారం ముత్తారం మండలంలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ... తనిఖీల్లో భాగంగా ఎరువుల రిజిస్టర్లను పరిశీలించి ఈ పాస్,



గ్రౌండ్ బ్యాలెన్స్‌ను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ డీలర్లు అందరూ ఎరువులను ఫెర్టిలైజర్ యాప్ ఎఫ్ ఎఫ్ ఎస్ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్) ద్వారా మాత్రమే విక్రయాలు జరపాలని సూచించారు. ఎరువుల రిజిస్టర్లు, ఇతర రికార్డులను తప్పకుండా పాటించాలని తెలియజేశారు. రైతులు కూడా లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే యాప్ ద్వారా బుక్ చేసుకుని ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ అధికారి జే.అనుష పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

ఎంపీడీవో బద్రి శైలజ రాణి

రామగిరి ప్రభాతవార్త మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదామని ఎంపిడిఓ బద్రి శైలజా రాణి పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పన్నూరు గ్రామపంచాయతీ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎంపీడీవో శైలజ రాణి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ శైలజ రాణి మాట్లాడుతూప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మరియు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మహేష్, ఏపీఎం పద్మ, ఈసీ మోనిక, ప్రిన్సిపాల్ మంజుల, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, సీసీ శంకర్, వార్డు సభ్యులు చేతి సుధాకర్, తన్నీరు ప్రదీప్ తో పాటు మహిళా సంఘ సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



మంథని వార్త



ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తాం

-ముత్తారం మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

ముత్తారం, ప్రభాతవార్త:



మండలంలోని ఫోటో, వీడియోగ్రాఫర్ల ఐక్యత, సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకుని బాధ్యతాయుతంగా పనిచేస్తామని ముత్తారం మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ నాయకులు వెల్లడించారు. ముత్తారంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో నరెడ్ల క్రాంతి అధ్యక్షుడిగా, సముద్రాల శంకర్ ప్రధాన కార్యదర్శిగా, మబ్బు శేఖర్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గాన్ని పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్ తో పాటు ఇతర ప్రతినిధులు, మండల సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు నరెడ్ల క్రాంతి మాట్లాడుతూ... తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా నేతల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శ్రమిస్తామని తెలిపారు. సభ్యులందరినీ కలుపుకుని అసోసియేషన్ బలోపేతానికి, సంక్షేమానికి కృషి చేస్తామని వివరించారు.

మంథని విద్యార్థి యువత 2 వేల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-కొండేల మారుతి

మంథని ప్రభాత వార్త :మంత్రపురి యశస్సు పతాకంగా మంథని విద్యార్థి యువత సంస్థ 2వేల వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. మంగళవారం మంథనిలోని మంథని విద్యార్థి యువత (ఎం వి ఐ) కార్యాలయంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంకరి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ రీజినల్ విశ్రాంత అధికారి తనుగుల విజయ్ కుమార్ చేతుల మీదుగా "మంథని విద్యార్థి యువత 2000 ప్రోగ్రాం" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండేల మారుతి మాట్లాడుతూ, మంథని ప్రాంత ఘనతను చాటేలా రానున్న నెలలో ఖిమంత్రపురి యశస్సు విపంచికఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంథని ప్రాంత ముద్దుబిడ్డలతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన సేవాతత్పరుల సమాహారంగా, సందేశాత్మక విశిష్టతతో ఈ వేడుకను రూపకల్పన చేస్తున్నామన్నారు. అతిరథ మహారథుల వేదికగా జరగనున్న ఈ వేడుకలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం జరిగిన సభలో బీజేపీ నాయకులు బోగోజు శ్రీనివాస్, నారమల్ల కృష్ణ, వైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్, వొల్లాల అశోక్, కాంగ్రెస్ నాయకులు వేల్పుల సత్యం తదితరులు ప్రసంగించారు. ఎం.వి.ఐ 2000 మంత్రపురి యశస్సు కార్యక్రమ వివరాలకు కొండేల మారుతి 93475 90795 నంబర్ లో సంప్రదించాలన్నారు.



పేదల ఆహార భద్రతకు ప్రాధాన్యం

- ఉచిత సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

పేద,బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే ప్రజా పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ మ్ణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్ మ్ణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల ను లబ్ధిదారులకు పంపిణీ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వం పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో సన్నరకం వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తూ రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు.రైతులకు ప్రోత్సాహం అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మండలంలో 34 రేషన్ షాపులకు గాను 17వేల స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల



ద్వారా రేషన్ సరఫరాలో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి కిషోర్,తహసీల్దార్ ఎం.డి. మజీద్, ఎంపీడీవో రవీందర్‌రావు,మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్,స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి,ఆర్ఐలు బాపురెడ్డి,జీవన్, అధికారులు,మండలంలోని సర్పంచులు, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.80 వేలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

బుగ్గారం ,ప్రభాతవార్త :



బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల త్రాగునీరు సౌకర్యార్థం సుమారు రూ.80 వేల వ్యయంతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు జరిగింది..ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు 1993-94 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ముందుకు వచ్చి తమ వంతు గా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్‌చార్జ్ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎం.ఏ. అక్బర్, దాసర్తి రమేష్ ఒక్కొక్కరు రూ.5,000 చొప్పున సహకారం అందించారు. సర్పంచ్ నక్క రాజవ్వ మాట్లాడుతూ ,ఇటీవల నిర్వహించిన బాలసభలో విద్యార్థులు పాఠశాలకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన గేటు మరమ్మతులు చేయాలని కోరారని తెలిపారు. బాలసభలో విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన గేటు మరమ్మతు పనులను కూడా పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించిన 1993-94 10వ తరగతి మిత్రులందరికీ సర్పంచ్ నక్క రాజవ్వ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం బ్యాచ్ సభ్యులు చూపిన సేవాభావాన్ని ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజవ్వ-రాజయ్య, ఉపసర్పంచ్ జంగా లావణ్య-శ్రీనివాస్, ఎంపీడీవో సుమంత్, ఇన్‌చార్జ మండల విద్యాధికారి మోహన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండి శ్రీలత, పంచాయతీ కార్యదర్శి ఎం.ఏ. అక్బర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు తాడేపు లింగన్న, జంగా శ్రీనివాస్, 1993-94 పది బ్యాచ్ సభ్యులు, గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి

మంత్రి అడ్లూరి : కస్తూర్బా పాఠశాలలో వసతుల పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను పరిశీలించడంతో పాటు, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు కళాశాలలో మరుగుదొడ్లు, స్టోర్‌రూమ్, అదనపు తరగతి గదులు, ఇతర మౌలిక వసతులు అవసరమని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను తెలుసుకున్న మంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. పాఠశాలలు ఉన్న సమస్యలను పరిశీలించి, అవసరమైన నిధులు, వసతులు సమకూర్చి విద్యార్థుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో విద్యనభ్యసించేలా చర్యలు తీసుకుంటామని



తెలిపారు.అనంతరం రాఖీ పండుగ సందర్భంగా విద్యార్థులు మంత్రి అడ్లూరి లక్ష్ మ్ణ్ కుమార్‌కు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్,మార్కెట్‌కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, విద్యాధికారి సులోచన, పాఠశాల ప్రత్యేక అధికారి మీనాక్షి, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యం అయిన మహిళ మృతి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని చౌలమద్ది గ్రామానికి చెందిన బండారి రాజేశ్వరి(50)అనే మహిళ ఈనెల 20న అదృశ్యం కాగా.. మంగళవారం మృతి చెందినట్లు ఎస్,ఐ కిరణ్ కుమార్ పేర్కొన్నారు.వివరాల్లోకి వెలితే..ఎస్ఐ కథనం ప్రకారం..రాజేశ్వరి గత కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల20న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళింది,తద్వారా అదే రోజు ఈవిషయమై ఆమె పై మిస్సింగ్ కేసు నమోదు కాగా..ఆమె ఆచూకి గురించి వెతుకుతుండగా ఈనెల 24న చౌలమద్ది గ్రామ శివారు వాగులో గల నీటిలో చనిపోయి ఉండగా..మృతురాలు కూతురు మదరవేని మాలతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

ధర్మపురి వార్త



నృసింహాలయంలో మంత్రి లక్ష్మణ్‌కుమార్ పూజలు

ధర్మపురి,ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మినృసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. మంత్రి ఆలయానికి రాగానే అర్చకులు, అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు మంత్రి లక్ష్మణ్ కుమార్ పేరుతో ప్రత్యేకపూజలు నిర్వహించారు.అలాగే స్వామివారి శేషవస్త్రాన్ని అందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవస్థానం అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ మాతృమూర్తి మృతికి మంత్రి సంతాపం

పెగడపల్లి, ప్రభాతవార్త:



వెలుగు దినపత్రిక రిపోర్టర్ మాచూరి నాగరాజు మాతృమూర్తి సుశీల అనారోగ్య కారణాలతో 15 రోజుల క్రితం మృతి చెందగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం మాసూరి సుశీల కుటుంబ సభ్యులు మాచూరి హరికృష్ణ, పార్థసారథి, శ్రీనివాస్, నాగరాజు లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సుశీల మృతి పట్ల మంత్రి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. పరామర్శలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజేందర్రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి, నాయకులు కర్ర భాస్కర్ రెడ్డి, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, పూసాల తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, బత్తుల ప్రదీప్, కుంచె రాజేందర్ తదితరులు ఉన్నారు.

బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు.నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం,కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు.బద్ధిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈవో రమాదేవి పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

రీ-సర్వేను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:





జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులకు (జీ పి ఓ ఎస్) గ్రామాల రీ-సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రీ-సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి, భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీ-సర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రీ-సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, భూ యజమానులు, పట్టాదారులు, రైతులు, ప్రజాప్రతినిధులకు సర్వే కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, అటవీ భూములు, చెరువులు, కుంటలు, వాగులు, రహదారులు, శ్మశానవాటికలు, ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు.సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు, పాత గ్రామ పటాలు, సేత్వార్, టిప్పన్, ఖాస్రా పహాణి, ప్రస్తుత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. పాత సర్వే నంబర్లు, కొత్త భూ కమతాల మధ్య సంబంధాన్ని తెలియజేసే కోరిలేషన్ స్టేట్‌మెంట్, ఫీల్డ్ రిజిస్టర్, ల్యాండ్ పార్సిల్ మ్యాప్, గ్రామ పటం తదితర రికార్డులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రూపొందించాలని సూచించారు.భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినప్పుడు వాటిని నిర్ణీత గడువులో స్వీకరించి, రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామ పాలనాధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, సర్వే బృందాలకు అవసరమైన భూ రికార్డులు, స్థానిక సమాచారం అందించాలని సూచించారు. గిర్దావర్లు రోజువారీ సర్వే పనులను పర్యవేక్షించాలని, తహసీల్దార్లు మండల స్థాయిలో మొత్తం ప్రక్రియను సమన్వయం చేస్తూ పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు.రీ-సర్వే అనేది కేవలం భూములను కొలిచే కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామంలోని ప్రతి అంగుళం భూమికి సంబంధించిన సమగ్రమైన, శాశ్వతమైన మరియు విశ్వసనీయమైన రికార్డును రూపొందించే కీలక కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమంలో రీ-సర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, గ్రౌండ్ ట్రూతింగ్, భూ కమతాల కొలత, మ్యాపుల తయారీ, రికార్డుల పరిశీలన, ఫారాలు-రిజిస్టర్ల నిర్వహణ, అభ్యంతరాల పరిష్కారం, తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు సవివరంగా వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో బి.ఎస్. లత అడిషనల్ కలెక్టర్ (రె), సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ మరియు సర్వే- ల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు, తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేళా పాళా లేదు....
కనీస జాగ్రత్తలు లేవు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం లో గ్రానేట్ బండరాళ్ళ వ్యా పారం జోరుగా సాగుతోంది. నిబంధనలు పాటిం చకుండా ఇష్టారాజ్యంగా జనంలో నుండి రాత్రి లేదు పగలు లేదు, వేళా లేదు, పాళా లేదు ట్రాఫిక్ తో అసలు సంబంధమే లేదు. వందలాది లారీలు నిత్యం రోడ్లపై సవారి చేస్తున్నాయి. బండలను లారీల్లో తరలించే క్రమంలో రాళ్లు జారి పడకుండా ఉండేందుకు కనీస జాగ్రత్తలు, చర్యలు శూన్యం. ఈ తతంగంపై అధికారులు మందలించే పరిస్థితి కూడా లేదు. ఇక నవాబుపేట లో అయితే ఒక్కో లారీలో రెండు పెద్ద బండ రాళ్ళను గ్రామం లోనుండి తీసుకు పోయే క్రమంలో గ్రామస్థులు భయం తో వణికి పోతున్నారు. బొమ్మనపల్లి గ్రామ సమీపం నుండి గ్రానేట్ లారీలు రోడ్డుపై చేస్తున్న విన్యాసాలు అన్నీ ఇన్ని కావని గ్రామస్థులు అంటున్నారు. లారీల తాకిడికి రోడ్డు నాశనం అవడమే కాకుండా దుమ్ముతో వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభాత వార్త తో అంటున్నారు. గ్రానేట్ లారీల యజమానులు, కాంట్రాక్టర్లు కనీస జాగ్రత్తలు, నిబంధనలు పాటించేలా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని పదిహేడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అంధత్వ రహిత జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలి

■జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వై పవిత్ర,

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్

■41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అంధత్వ రహిత జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వై పవిత్ర, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ అన్నారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వై పవిత్ర, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ నేత్రదానం మానవ జీవితంలో అత్యంత ప్రధానమైన అంశమని, ప్రతి ఒక్కరూ అంధత్వం లేని జీవితాన్ని గడపడానికి ఉచితంగా నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పక్షోత్సవాలలో ప్రజలు అవగాహనతో భాగస్వాములై సహకరించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఈ కార్యక్రమంపై అవగాహన పెంచుకుని సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి పెద్దపల్లిని అంధత్వం లేని జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రజల్లో నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్నామని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆర్ సి రాజగోపాల్, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు భీష్మాచారి, మండల అధ్యక్షుడు కోండ్ర వేణు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ అజయ్, మీసాల సత్యనారా యణ, రాజగోపాల్ రావు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ల ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

◗మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో రూ.4.60 కోట్లతో నెలకొల్పిన 33/11 కేవీ సామర్థంగల విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొగిలిపాలెం, పరిసర గ్రామాల ప్రజలు కొంతకాలంగా ఎదుర్కొంటున్న లోవోల్టేజీ సమస్యను తన దృష్టికి తీసుకు రావడంతో విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా సామర్థం పెరిగి, వోల్టేజీ హెచ్చుతగ్గులు తగ్గుతాయని చెప్పారు.లోవోల్టేజీ కారణంగా రైతులు వ్యవసాయ మోటార్లు నడపడంలో, గృహ వినియోగదారులు విద్యుత్ పరికరాలు వినియోగించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపో తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో ఎన్.రాజీవ్ మల్హోత్ర, విద్యుత్ శాఖ జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ రవీందర్, డివిజనల్ ఇంజినీర్ ఎం.తిరుపతి, ఏడీలు ఎస్ నరేందర్,ఈ.లక్ష్మీపతిరాజు, ఏఈ ఎండీ ఖాసీం, ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్,బుధారపు శ్రీనివాస్, గంకిడి లక్ష్మారెడ్డిచింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, జొన్నలగడ్డ లింగయ్య, గుంటి మల్లేశం, జావీద్, శ్రీనివాస్ రెడ్డి, వరుకోలు తిరుమల, కాల్వ మధు, మర్రి కోమలత,జక్కుల శ్రీనివాస్,రమేశ్, కిరణ్ కుమార్, జక్కుల కేశవ్, పాకాల మంజుల, పాశం రాజిరెడ్డి, సతీష్ రెడ్డి, మొండయ్య,జనార్థన్ రావు, వి.మల్లయ్య , రామిరెడ్డి, సూరం శ్రీనివాస్, పెరుక రవీందర్, రాములు యాదవ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయి నుండి కృషి చేయాలి

● ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్

మంథని ప్రభాతవార్త :



రానున్న రోజుల్లో పెద్దపెల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో పటిష్ట స్థితిలో ఉండే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ అన్నారు. మంగళవారం గాంధీభవన్లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఏర్పాటు చేసిన పి ఏసి సమావేశంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రామారావు, పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో క్షేతస్థాయిలో పార్టీ పరిస్థితులు ప్రభుత్వ పథకాల అమలు తీరు ను ఆయన అడిగి తెలుసుకున్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ చేసే విధంగా పెద్దపల్లి జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పటిష్ట స్థితిలో ఉండాలని సూచించారు అదేవిధంగా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను క్షేతస్థాయిలో చేరే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పథకాలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, క్షేత్రస్థాయిలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు స్థానిక నాయకులు తెలుసుకొని ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. అదేవిధంగా పెద్దపెల్లి జిల్లాలో జరగాల్సిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చూస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుకున్నారని మంథని మున్సిపల్ పరిధిలో ప్రజలు పూర్తిస్తాయిలో కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉన్నారని మున్సిపల్ పరిధిలోని ప్రజల అవసరాల దృశ్య ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారాలు అందిస్తున్నామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ ల తో పాటు పిసిసి డెలిగేట్స్ పాల్గొన్నారు.

పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలో ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మంగళవారం పరామర్శించారు.రత్నాపూర్ గ్రామానికి చెందిన ఉడుత మల్లక్క,కల్వచర్ల గ్రామానికి చెందిన కాట ప్రమీల, వెంకట్రావుపల్లె మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్ తల్లి లక్షి మ్మ, అలాగే బుధవారం పేట గ్రామానికి చెందిన పెంద్రుమధుసూదన్ మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మట్ట రాజకుమార్,మాజీ ఉప సర్పంచ్ లు నరేష్,వేము కనుకయ్య గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, కృష్ణమూర్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరై సది,బర్ల శ్రీకాంత్, సదానందం, గొల్లపల్లి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు

మొక్కలు నాటండి.. ప్రాణవాయువు పెంచండి

ఎంపీఓ మోతె, సర్పంచ్ లు పల్లె, ఇల్లందు



రామగిరి ప్రభాతవార్త పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని రామగిరి ఎంపీఓ మోతె సమ్మిరెడ్డి, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీలోని రైతు వేదిక వద్ద మరియు ఆదివారం పేట గ్రామం లో సామూహిక మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని బాధ్యతగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గంగుల సంతోష్, వేణు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక, వార్డు సభ్యులు పున్నం మణితేజ, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి కుమార్, సీఏ కలికోట సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి ప్రభాతవార్త



2026..27 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న ట్రైలరింగ్, మగ్గంవర్క్, స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా నేర్పించుటకు ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు తేది: 05092026. సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు.ఇతర పూర్తి వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

సర్కారు బడి పేదలకు వరం

మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త:



సర్కారు బడి పేద ప్రజలకు వరం లాంటిదని మద్దికుంట సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని మద్దికుంట గ్రామంలో చిల్ల సునిత లక్ష్మణ్ కూతురును ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ ఆధ్వర్యంలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పిస్తే, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పేద కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు బోధన ప్రమాణాలు మెరుగుపడితే విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో తమ పిల్లలను పంపించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సి న బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, నోట్ బుక్స్, యూనిఫామ్, షూస్, టెస్ట్ బుక్స్ ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు తమ పిల్లల్ని పంపించి వారి అధిక ఫిజ్ ల దోపిడీకి ఆర్థికంగా నష్టపోవద్దని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే విద్యా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిల్ల శ్రీధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

డివిజన్ లియాఫి ఈసి మెంబర్‌కు ఘన సన్మానం

లియాఫి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఐలేని రాజేశ్వర్ రెడ్డి



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.. జగిత్యాల పట్టణంలోని బండారి గార్డెన్‌లో మంగళవారం జగిత్యాల బ్రాంచి లియాఫి ఆధ్వర్యంలో ఈసీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో లియాఫి బ్రాంచికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు చర్చించారు. ముఖ్యంగా సంస్థ బలోపేతం, సభ్యుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సి న చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన జోనల్ మెంబర్ నల్ల సత్తయ్య, కరీంనగర్ డివిజన్ ఈసీ మెంబర్ ఐలేని రాజేశ్వర్ రెడ్డిలను జగిత్యాల లియాఫి బ్రాంచి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఇద్దరు ప్రతినిధులకు లియాఫి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ డివిజన్ ఈసీ మెంబర్ ఐలేని రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో డివిజన్ ఈసీ మెంబర్‌గా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. లియాఫి సభ్యుల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.జోనల్ పరిధిలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను. అలాగే డివిజన్ పరిధిలో సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను బ్రాంచి ప్రతినిధుల సహకారంతో సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.లియాఫి సభ్యుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణతో పాటు సంస్థను మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సి న అవసరం ఉందన్నారు. సభ్యుల మధ్య సమన్వయం, ఐక్యత ఉంటే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి సభ్యుడికి అండగా నిలుస్తూ, వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా జోనల్ ఈసీ మెంబర్ నల్ల సత్తయ్య మాట్లాడుతూ జోనల్ పరిధిలోని సభ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బ్రాంచి స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల లియాఫి బ్రాంచి అధ్యక్షులు ఏనుగుర్తి వెంకటస్వామి, సెక్రటరీ గుండ నాగరాజు, కోశాధికారి కట్ట నర్సయ్య,మాజీ అధ్యక్షులు సత్యనారాయణ,డివిజన్ ఉపాధ్యక్షులు సత్యం, గుండయ్య, జాయింట్ సెక్రటరీ భూమన్న,ఈసీ మెంబర్స్ మహేష్, స్వప్న, లియాఫి సభ్యులు తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

దేవంపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, ప్రభాతవార్త : ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్ యమని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్ సెల్ అడ్వైజర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామంలో రూ.3.06 కోట్ల రూపాయలతో నిర్మించిన 33 /11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సమస్యలు తగ్గడంతో పాటు రైతులకు గృహ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా నూతన సబ్ స్టేషన్ ను నిర్మించినట్లు తెలిపారు. రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, గృహ వినియోగదారులకు లోవోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం విద్యుత్ ఉప కేంద్రాలను నెలకొల్పుతున్నదన్నారు.విద్యుత్‌ను ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ విద్యుత్ కేంద్రం ఏర్పాటుతో దేవంపల్లి,లలితాపూర్, అన్నారం గ్రామాలకు విద్యుత్ సమస్యలు తీరుతాయన్నారు. దీని పరిధిలో 675 వ్యవసాయ కనెక్షన్లు, 2316 డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయని, వీటికి లోవోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు వల్ల గంగిపల్లి, మానకొండూర్ సబ్ స్టేషన్లకు లోడ్ భారం తగ్గుతుందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో విద్యుత్ అవసరాలు మరింత పెరిగినా వాటిని ఎదుర్కొనే విధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని తెలిపారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు విద్యుత్ శాఖ అధికారులు ఎస్ ఇ, రవీందర్, ఏడి సీఎల్పీ రాజు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారుపల్లి శ్రీనివాస్, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వివి వరలక్షి మ్మ ,విద్యుత్ శాఖ జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ రవీందర్, డివిజనల్ ఇంజినీర్ తిరుపతి, ఏడీ ఎస్ నరేందర్, ఏ డి సీఎల్పీ రాజు, ఏఈలు రాచమల్ల సత్యనారాయణ, లక్ష్మణమూర్తి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, దేవంపల్లి ప్యాక్స్ చైర్మన్ రొంటాల లక్ష్మారెడ్డి, ఊటూరు ప్యాక్స్ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మండల పార్టీ నాయకులు వరహాల చారి, జీడి శ్యాంసుందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, బక్కారెడ్డి, కనకం అశోక్, తోట శ్రీనివాస్, దూలం వీరస్వామి, రైతులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సారంపల్లి మల్లారెడ్డి మరణం... యావత్ రైతాంగానికి తీరని లోటు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:రైతు పక్షపాతిగా అనునిత్యం చేసిన రైతు ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోతాయిఅఖిల భారత రైతు నాయకుడిగా ఆయన సేవలు అందిస్తూ తిరిగిరాని లోకాలకు వెళ్లడం దేశవ్యాప్తంగా ఉన్న రైతు నాయకులను దుక్కసాగారంలో నిలిపింది అని రైతు రాష్ట్ర నాయకులు,ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ పరాజితులు జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల అన్నారు అనారోగ్యంతో నిమ్స్ లో చేరిన సారంపల్లి మల్లారెడ్డి చికిత్స పొందుతూ 89వ జెన్మాదినోత్సవానికి ఒక రోజు ముందు మరన్నిచడం అత్యంత బాధాకరం అన్నారు.

ఆస్తికోసం వేధింపుల కు గురి చేస్తుందని ప్రజావాణిలో ఫిర్యాదు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.. :



చిన్న కుమారుడు దేహగం గిరీష్ మృతి అనంతరం ఆస్తి, ఇన్సూరెన్స్ హక్కులను వదులుకునేలా తనపై ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ధర్మపురికి చెందిన వృద్ధ మహిళ దహగం దత్తప్రియ తన కోడలు కామొజ్జల మానస పై సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేశారు.తన చిన్న కుమారుడు దేహగం గిరీష్ 2025 మే 18న గుండెపోటుతో మృతి చెందిన అనంతరం నుంచి తనపై వేధింపులు మొదలయ్యాయని ఆరోపించారు. ఇన్సూరెన్స్‌లో తనకు ఉన్న వాటాను వదులుకునేలా ఎన్.ఓ.సి పై సంతకం చేయాలని ఒత్తిడి చేయడంతో పాటు, సంతకం చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆగస్టు తొలి వారంతో పాటు 15, 16, 17 తేదీల్లో తన ఇంటికి వచ్చి దూషిస్తూ బెదిరించారని, రెండుసార్లు భౌతిక దాడికి ప్రయత్నించారని దత్తప్రియ ఆరోపించారు. దీంతో ప్రాణభయంతో పెద్ద కుమారుడు ఇంటికి వెళ్లి ఆశ్రయం పొందాల్సి వచ్చిందన్నారు. తనకు ఏదైనా హాని జరిగితే సంబంధిత వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు.తాను ఇంటి నుంచి వెళ్లిన అనంతరం కిరాణా సరుకుల్లో గుర్తుతెలియని పొడి, నూనె లాంటి పదార్థాలు కనిపించాయని, ఇప్పటికే బెదిరింపులు రావడంతో వాటిపై అనుమానం కలుగుతోందని తెలిపారు. వాటిపై కూడా అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.తనకు అండగా ఉన్న పెద్ద కుమారుడు, కోడలిని కూడా బెదిరిస్తూ తప్పుడు కేసులతో ఒత్తిడి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. తన సంతకాలను అనుమతి లేకుండా ఉపయోగించారా, ఫోర్జరీ జరిగిందా అనే అంశాలపైనా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.తాను సీనియర్ సిటిజన్‌నని, ఆస్తి వివాదం న్యాయస్థానంలో ఉన్నప్పటికీ తనపై బలవంతపు ఒత్తిళ్లు కొనసాగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన భర్తకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు ఫిర్యాదుపై నిష్పక్షపాత దర్యాప్తు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదుతో పాటు సీనియర్ సిటిజన్స్ చట్టం కింద జగిత్యాల ఆర్డీఓకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తనకు ప్రాణహాని జరగకముందే అధికారులు స్పందించి రక్షణ కల్పించాలని కోరారు.

ఐటిఐ కోర్సులలో దరఖాస్తులకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ ఐటిఐ,అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో 20262027 విద్యా సంవత్సరానికి గాను మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడానికి మూడో విడత ప్రకటన విడుదల చేసినట్లు జగిత్యాల ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.కొత్తగా దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు కళాశాల అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మొదటి, రెండో విడతల్లో ఇప్పటికే దరఖాస్తు చేసుకుని సీటు రానివారు లేదా ధృవపత్రాల పరిశీలన పూర్తికానివారు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయనవసరం లేదని స్పష్టం చేశారు.ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు సెప్టెంబర్ 5వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు గడువు ఉందని తెలిపారు.ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ప్రతిరోజూ నేరుగా ప్రవేశాలు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ వెల్లడించారు.ఈ ప్రవేశాల్లో పాల్గొనే అభ్యర్థులు ఉదయం 11 గంటల లోపు తమకు కావలసిన ఐటిఐ లేదా ఏటీసీ కళాశాలలో తమ అన్ని అసలు ధృవపత్రాలు,ఆన్‌లైన్ దరఖాస్తు ప్రతులతో నేరుగా హాజరుకావాలని కోరారు. మధ్యాహ్నం 1 గంటల లోపు వచ్చిన దరఖాస్తులను అదే రోజు మెరిట్ ప్రాతిపదికన పరిశీలించి ప్రవేశాలు కల్పిస్తారని,1 గంట తర్వాత వచ్చిన దరఖాస్తులను తదుపరి రోజు పరిశీలిస్తారని పేర్కొన్నారు.ఒకసారి ప్రవేశం పొందిన తర్వాత కళాశాల మారడానికి లేదా ప్రవేశాన్ని రద్దు చేసుకోవడానికి అవకాశం ఉండదని, ఖాళీ సీట్ల వివరాలను ప్రతిరోజూ ఉదయం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు.మరిన్ని వివరాల కోసం కళాశాల ప్రతినిధులు ఎ. మహేష్ 9666222621,జి.శ్రీనివాస్ 8106794500 లను సంప్రదించవచ్చని తెలిపారు.

ఈనెల 28 నుండి 30 వరకు జాతీయ క్రీడా దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా యువజన,క్రీడల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ఈ నెల 28 నుండి 30 వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజైన 28వ తేదీన ఖేలేగా భారత్,జీతేగా భారతి,ఎక్ ఘంట ఖేల్ కే మైదాన్ మే అనే నినాదాలతో పట్టణంలో క్రీడా ర్యాలీ నిర్వహించనున్నారు.రెండవ రోజు 29న ధ్యాన్ చంద్ వేడుకలతో పాటు వివిధ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఇందులో భాగంగా టీజీవోన్స్,ఎన్జీవోస్ ఉద్యోగులకు క్రికెట్,అండర్16 విభాగంలో బాలురు,బాలికలకు వాలీబాల్,కబడ్డీ పోటీలు ఉంటాయి. అలాగే ఖెలో ఇండియా సెంటర్ క్రీడాకారులకు బాక్సింగ్ పోటీలు, అందరికీ ఓపెన్ విభాగంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తారు.చివరి రోజైన 30వ తేదీన విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటుంది. మూడు రోజుల పాటు రోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వేడుకలు కొనసాగుతాయి.క్రీడాకారులు, ఆసక్తి ఉన్నవారు మరిన్ని వివరాల కోసం 9059465889 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా యువజన,క్రీడల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

కొత్తపేటలో ఇండోర్ క్రీడా మైదానాలు ఏర్పాటు చెయ్యాలని మంత్రికి వినతి

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు25:



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కోటి రూపాయలు అంచనా వ్యయంతో ఇండోర్ బ్యాడ్మింటన్, ఇండోర్ కబడ్డీ సింతటిక్ కోర్టులను ఏర్పాటు చేయాలని క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేట గ్రామపంచాయతీలో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణానికి రూ.60 లక్షలు,ఇండోర్ కబడ్డీ కోర్టు నిర్మాణానికి రూ.40 లక్షలు,మొత్తం కోటి రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన భూమిని స్థానిక గ్రామ ప్రజలు ప్రజా ప్రయోజనం కోసం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువత,క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ,క్రీడా అవకాశాలు అందించేందుకు ఈ ఇండోర్ క్రీడా మైదానాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్థాయిలలో క్రీడలను అభివృద్ధి చేసుకోవడానికి కొత్తపేటలో ప్రతిపాదించిన ఇండోర్ బ్యాడ్మింటన్,కబడ్డీ కోర్టులకు కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు సర్పంచ్ తెలిపారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

దుర్గా డిజిటల్ హబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మరిపెడ,ఆగస్టు25,ప్రభాతవార్త:

మరిపెడ మండల కేంద్రం అక్కినపల్లి వెంకట్ సాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా డిజిటల్ హబ్‌ను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హబ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు వివిధ ఆన్‌లైన్, డిజిటల్, ప్రభుత్వ, ఆర్థిక సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ అవేజ్, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూగులోతు రవి నాయక్, డోర్నకల్ మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, నరసన్నపేట మండల అధ్యక్షులు సోమిరెడ్డి, దంతాలపల్లి మండల అధ్యక్షులు పొదుపుగంటి హరికృష్ణ, చిన్నగూడూరు మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ సునీత రవీందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మొట్ల తిమ్మాపురంలో ఘనంగా వన మహోత్సవం

వన్యప్రాణులకు నీటి వసతి

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు25:



బయ్యారం మండలంలోని మొట్ల తిమ్మాపురం ఇస్ట్ బీట్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు,గ్రామస్తులతో కలిసి నీటి గుంటలు,చెక్ డ్యాములు నిర్మించే కార్యక్రమం మొదలు పెట్టారు.ఈ సందర్భంగా బయ్యారం రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ మాట్లాడుతూ తెలంగాణ వన మహోత్సవం సాధారణ కార్యక్రమం కాదని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,పచ్చని ప్రకృతి,ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించాలనే గొప్ప సంకల్పానికి ప్రతీక అని అన్నారు.చెట్లు మనకు ఆక్సిజన్,నీడను అందించడంతో పాటు వర్షాలను ఆకర్షించడంలో, భూగర్భ జలాలను కాపాడడంలో,నేల కోతను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.వక్షులు, జంతువులకు చెట్లు ఆవాసాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.అందుకే చెట్టు ఉంటేనే జీవితం అడవి ఉంటేనే భవిష్యత్తు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారులు,బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బయ్యారం సర్పంచ్

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు25:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బొడ్రాయి బజారులోని రైతు వంగాల బిక్షం కొద్దిరోజులు క్రితం బయ్యారం బోనాల జాతర సమయంలో తీవ్ర అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకొన్న బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి తల్లి,భార్య పిల్లలతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి,మనోధైర్యం కల్పించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వంగాల బిక్షం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కంబాల ముసలయ్య,కిసాన్ జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు, బయ్యారం మాజీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,తాటి జనార్ధన్, ఏనుగుల రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలి

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు25,ప్రభాతవార్త:

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని ఇంచార్జ్ అధనపు కలెక్టర్ పురుషోత్తం అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక వివిధ రంగాలకు సంబంధించి రూ 5816.90 కోట్ల లక్ష్యంగా నిర్ణయించగా జూన్ 2026, నాటికి (1586.20 కోట్లు) 27.27 శాతం వివిధ రుణసహాయం అందించినట్లు తెలిపారు. రైతులకు రుణ లక్ష్యాలు చేరుకోవడంలో మరింత పురోగతి సాధించాల్సి ఉందన్నారు. నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పాటునిచ్చే ప్రణాళికలు ఉంటే వాటిని పరిశీలించాలని, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు బ్యాంకర్లు ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు. అదేవిధంగా ముద్ర లోన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆసక్తి ఉన్న వారికి సోలార్ ప్లాంట్ నిర్మాణానికి, ఎలక్ట్రిక్ వెహికిల్స్ కొరకు సబ్సీడీ పొందే విధంగా లోన్లు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఎఫ్‌సి ఎం.వేణు, షరీఫ్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో యశ్వంత్ సాయి, యూబీఐ డీజీఎం జి.కమలాకర్,ఎల్‌డీఎం యాదగిరి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఈవో విజయ్ చంద్ర, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డి.హెచ్.ఎస్.ఓ, మరియన్న, మెప్మా పీడీ విజయ,వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన పర్యావరణాన్ని బావితరాలకు అందించే లక్ష్యంతో వన మహోత్సవం

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- 5వ వార్డులో వన మహోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త:

స్వచ్ఛమైన పర్యావరణాన్ని బావితరాలకు కానుకగా అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. మంగళవారం నాంపల్లి 5వ వార్డు పరిధిలోని ఇస్లాం నగర్ పరిధిలో పట్టణ కౌన్సిలర్లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 500ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో సుమారు 15వేల కుటుంబాలకు మరికొద్ది రోజుల్లోనే ఒక పూల మొక్కతోపాటు ఒక పండ్ల మొక్కను అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు తెలిపారు. పచ్చనదనాన్ని పెంపొందించడం ద్వారానే ఆరోగ్య కరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కాలుష్య రహిత పట్టణంగా వేములవాడను



తీర్చిదిద్దడానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు వచ్చిన ఈ వన మహోత్సవంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్, పలువురు పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలున్నారు.

టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా కమలాపూర్ లో ఎక్స్‌రే శిబిరం

కమలాపూర్: ప్రభాత వార్త.



టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ పీహెచ్ సీ లో మంగళవారం ప్రత్యేక టీబీ ఎక్స్‌రే శిబిరం నిర్వహించారు.క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించి వ్యాప్తిని అరికట్టడమే లక్ష్యంగా ఈ శిబిరం నిర్వహించారు. పీహెచ్ సీ పరిధిలోని వివిధ గ్రామాలు, సబ్ సెంటర్ల నుంచి అనుమానితులను గుర్తించి శిబిరానికి తరలించారు. ఈ శిబిరంలో మొత్తం 68 మందికి ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు చేశారు. అనుమానితులకు తదుపరి పరీక్షలు, చికిత్స అందిస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా రెండు వారాలకు పైగా దగ్గు, కఫంలో రక్తం, జ్వరం, రాత్రిళ్లు చెమటలు, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, ఛాతీ నొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. టీబీకి పూర్తి చికిత్స ఉందని, మందులు మధ్యలో ఆపవద్దని సూచించారు.శిబిరాన్ని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ, డీటీసీఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో సీహెచ్ ఓ మాధవరెడ్డి, సీహెచ్ సీ సూపరింటెండెంట్ చందు నాయక్, డాక్టర్ అరుణ్, డాక్టర్ మానస, హెచ్ ఈఓ రవీందర్, సూపర్ వైజర్లు శ్రీకాంత్, అమృత, ఎస్టీఎస్ శ్రీనివాస్, రేడియోగ్రాఫర్ మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమోళి, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్లు రవీందర్, గోవర్ధన్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వన మహోతవం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీపీఎస్ కోరపల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతి మెట్లని, చెట్లు మనిషికి ప్రాణదారం అని అన్నారు. చెట్లు లేనిదే మనిషి జీవనము కొనసాగడం కష్టమని ప్రజలందరూ బాధ్యతగా తమ ఇంటి పరిసరాలలో చెట్లు నాటాలని ప్రజలు చెట్లను కాపాడుటలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, గ్రామ సెక్రెటరీ రామారావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దబ్బేట రవీందర్, పోతుల రాజయ్య, ఇరిగేషన్ ఏఈ, ఉపాధ్యాయులు ఎస్ కుమారి,ఎస్ శైలజ, రేఖ, పోలీస్ సిబ్బంది, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు రమాదేవి, భాగ్యరేఖ, రజిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో 12 గంటల అఖండ హనుమాన్ చాలీసా పారాయణం

హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:



హుజురాబాద్ మండలంలోని కందుగుల గ్రామ పరిధిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో మంగళవారం హనుమాన్ చాలీసా అఖండ పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా 12 గంటల పాటు భక్తులు, భజన బృందాల సభ్యులు ఏకధాటిగా హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. ఈ సందర్భంగా గురుస్వామి నర్సయ్య, ఆలయ అర్చకులు రాజ్ కుమార్ స్వామివారికి శాస్త్రోక్తంగా విశేష పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, భక్తులందరిపై ఆంజనేయ స్వామి అనుగ్రహం నిలవాలని భక్తులు సామూహిక ప్రార్థనలు చేశారు. ఆధ్యాత్మిక శోభతో సాగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భజన మండలి సభ్యులు, హనుమాన్ దీక్షాధారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వీణవంకలో ఘనంగా వనమహోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పచ్చని చెట్లు... ప్రగతికి మెట్లు అంటూ విద్యార్థుల నినాదాల మధ్య వన మహోత్సవం ఘనంగా జరిగింది. వన మహోత్సవములో భాగంగా మైదానంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, మండల ప్రత్యేకాధికారి సల్మాన్ రాజు, ఎంపిడిఓ రవి సుధాకర్, వైస్ సర్పంచ్ తాళ్ళపల్లి మహేష్, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునిల్, పంచాయితీ కార్యదర్శి యశోద, వార్డు సభ్యులతో పాటు తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు అధికారులు, పాలకవర్గం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు వృక్షాలుగా మారి పర్యావరణ సమతుల్యతను అందిస్తాయన్నారు.

కమలాపూర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కమలాపూర్: ప్రభాత వార్త.



కమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం రైతు వేదికలో ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ ఇప్పటికే రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ స్మార్ట్ రేషన్ కార్డును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ సేవలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సకాలంలో కార్డులు తీసుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, గ్రామ పాలకవర్గ సభ్యులు, నాయకులు, రేషన్ డీలర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వావిలాల పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వొడితల ప్రణవ్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల పిహెచ్సినీ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రణవ్ ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పేదలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.ఆసుపత్రి నిర్వహణపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నామని,పేదలకు అందించే వైద్యం విషయంలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీనిపై జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వావిలాల సర్పంచ్ అర్జున్, మండల అధ్యక్షుడు పరశురామారావు, పొనగంటి మల్లయ్య,సారంగపాణి,సజ్జు జమ్మికుంట, వావిలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనమహోత్సవం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు పట్టణంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కమిషనర్ బి. కిషన్ ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు సొల్లు సునీత, ఇల్లందుల సమ్మయ్య, సందమల్ల పుణ్య, గోస్కుల రాజ్‌కుమార్, నాంపల్లి శ్రీనివాస్, కోయాల్కర్ భారతి, బొరగాల మొగిలి, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ భూపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వినయ్, జవాన్లు, హరితహారం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిపేటలో ఘనంగా వన మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో మంగళవారం వన మహోత్సవం ఘనంగా జరిగింది. వన మహోత్సవం పురస్కరించుకుని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించాలని గ్రామ సర్పంచ్ చేకోటి మహేష్ యాదవ్ కోరారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలి

వివరాలు పక్కాగా నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

కుర్దులింగంపల్లిలో భూ భారతి భూముల రీ సర్వే పనుల పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి, అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దు సర్వే పూర్తి అయిందని, ప్రస్తుతం ప్రభుత్వ భూముల సర్వే కొనసాగుతుందని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు. బోర్ వెల్ రీచార్జ్

రక్షకభట అధికారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల ఎస్ ఐ గా ఉపేంద్రచారి నూతనంగా భాద్యతలు చేపట్టగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ ఐ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న,ఏ ఎం సీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మైనార్టీ సెల్ అధ్యక్షులు జమాల్, డైరెక్టర్లు మచ్చ రాజేశం,తాట్ల వీరేశం, అల్లెపు రజినీకాంత్,ఉప సర్పంచ్ చిక్కుడు సత్యం,కిష్టారావుపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారి ఆంజనేయులు ఉన్నారు.

ఇల్లంతకుంటలో ఘనంగా వన మహోత్సవం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.స్థానిక సర్పంచ్ రాజుతో పాటు మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.మండలవ్యాప్తంగా సుమారు ఐదు వేల మొక్కలు నాటినట్లు అధికారులు తెలిపారు.మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు పేర్కొన్నారు.పచ్చదనం పెంపుతో పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ నియామకాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ నియమించినట్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేశారు. ఇద్దరు ఉపాధ్యక్షులు శ్రీరాముల వెంకటేష్ , బొప్ప దేవయ్య , నలుగురు ప్రధాన కార్యదర్శులు వెంగళ అశోక్, గజబింకర్ జనార్ధన్, నీలి రవీందర్, నేదూరి లక్ష్మ ణ్ , ఆరుగురు కార్యదర్శులు, కాసర్ల రాజు, ఎండి అఫ్సు, కోడం నాగభూషణం, రమేష్ , రాము, శ్రీనివాస్, 9 మంది సభ్యులు సత్యనారాయణ, మల్లేశం, రోజా, తిరుపతి గౌడ్, సుశీల, ప్రసాద్, అజుమర బేగం, దత్తు, జయలక్ష్మి నియమించారు. నూతనంగా నియమితులైన పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు తెలిపారు.



పనుల పరిశీలనగంభీరావుపేట మండలం గజ సింగవరంలో గ్రామంలో బోర్ వెల్ వద్ద రీచార్జ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. గ్రామంలో ఉన్న రైతులు, గృహ నిర్మాణదారులు బోర్ వెల్ రీచార్జ్ పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఏడీ సర్వే శ్రీనివాస్, ఎంపీడీఓ రాజేందర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సారంపల్లి లో మెగా వైద్య శిబిరం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



తంగలపల్లి మండలం సారంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్సయ్య ల ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.మెడికవర్ హాస్పిటల్స్ కరీంనగర్ గారి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.పిల్లలకు,పెద్దలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్య శిబిరన్ని నిర్వహించిన వైద్యులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మండల అధ్యక్షులు మునిగేలా రాజు, కాంగ్రేస్ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగుల హరిత,సుంచుల కుమారస్వామి, బుర్ర ప్రభాకర్,సిరిసిల్ల దేవదాస్,ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బుగ్గరాజు,ఆనందం,శరత్,తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్లతో రైతుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అన్ని రకాల ఎరువుల కొనుగోలుకై కేంద్ర ప్రభుత్వ కొత్త యాప్ తో రైతులకు తిప్పలు తప్పడం లేదు. మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ఫ్యాక్స్ గోదాం లో యూరియా తీసుకోవడానికి వచ్చిన రైతులకు యాప్ పనిచేయకపోవడంతో సెల్ ఫోన్లతో నిరసన వ్యక్తం చేశారు. కొత్త యాప్ పని చేయకపోవడం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

షాప్ లో లేని యూరియా యాప్ లో ఉంటుందా

– బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి

బోయిన్ పల్లి ,ప్రభాత వార్త :



బోయిని పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ షాప్ లో అందుబాటులో లేని యూరియా యాప్ లో ఎలా ఉంటుందని ప్రశ్నించారు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులు ఎక్కువ శాతం ఫోను వాడక గురించి తెలియని వారే ఉంటారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను యాప్ ల పేరుతో మోసం చేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదిమందికి అన్నం పెట్టే రైతన్న కాంగ్రెస్ ప్రభుత్వ పుణ్యమా అని ఆకలితో అలమటిస్తున్నాడని ఆయన అన్నారు.ఆయన వెంట పలువురు బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, నిరుపేదలకు ఉచిత విద్యుత్‌తో పాటు గ్యాస్ తదితర ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దొంత సుధాకర్, వైస్ చైర్మన్ న్యాదండ్ల రాజ్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జున్నుతుల రాజేందర్ రెడ్డి, సారబుద్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేముల సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎగువ మానేరు వరద

ఉధృతికి..కొట్టుకపోయిన తాత్కాలిక రోడ్డు

నిలిచిన రాకపోకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం లింగన్నపేట వాగు పై వేసిన తాత్కాలిక మట్టి రోడ్డు మంగళవారం కొట్టుకపోయింది. మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు పరవళ్ళు తొక్కుతుండడంతో తద్వారా వస్తున్న వరద ఉధృతికి లింగన్నపేట వాగు పై వేసిన మట్టి రోడ్డు కొట్టుకపోయింది. మూడేళ్లుగా వాగు పై నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు నత్త నడకన సాగుతున్నాయి. వాగు పై వేసిన తాత్కాలిక రోడ్డు వరద నీటికి కొట్టుకపోయి మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. సిద్దిపేట నుండి గంభీరావుపేట మీదుగా కామారెడ్డి వెళ్లాల్సిన బస్సులు, మండల కేంద్రానికి వచ్చే ద్విచక్ర వాహనాలు నర్మాల, మల్లారెడ్డిపేట మీదుగా తిరిగి రావలసిన పరిస్థితి నెలకొంది.

విద్యుత్ షాక్ తో మేక మృతి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై అనుముల లక్ష్మికి చెందిన మేక మృతి చెందింది.గత కొద్ది రోజులుగా ట్రాన్స్ ఫార్మర్ కరెంటు షాక్ వస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.సమీపంలోనే ప్రభుత్వ పాఠశాల ఉంటుందని ఈ ట్రాన్స్ ఫార్మర్ దాటుకొని విద్యార్థులు పాఠశాలకు వెళ్తారని ప్రమాదం జరుగుతే పరిస్థితి ఏంటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
పురోగతిలో ఉన్న నిర్మాణ పనులు పూర్తి చేయాలి
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శన
గంభీరావుపేట, ప్రభాతవార్త:



విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, స్టోర్ రూమ్ పరిశీలించి, తరగతి గదులు, వసతి, తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి, గడువులోగా పూర్తి చేయాలని కోరారు. విద్యాలయంలో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. సందర్శనలో సర్పంచ్ మల్లుగారి పద్మ, పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈ లు అన్వర్, సుమలత, ఎంపీడీఓ రాజేందర్, జీసీడీఓ పద్మజ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు, వినియోగం అరికట్టేందుకు, క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి, వారికి అవసరమైన వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని డీఅడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా మాదకద్రవ్యాల వినియోగానికి బానిసైన వారికి అవసరమైన వైద్య సేవలు, కౌన్సెలింగ్, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ , ఎస్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

బ్రాండ్ తెలంగాణ కు ప్రపంచ గుర్తింపు తేవాలి

సీఎస్ సంజయ్ జాజు
అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది ‘బ్రాండ్ తెలంగాణ్ణ’ను విశ్వవ్యాప్తంగా బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. మంగళవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గరిమా అగర్వాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు రాష్ట్రంలోని 27 ప్రధాన పర్యాటక ప్రాంతాలు, బౌద్ధ సర్క్యూట్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలి. మౌలిక వసతులు మెరుగుపరిచి, స్థానిక కళలు, సంస్కృతి ఆధారంగా ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆగస్టు 30న జరిగే పరీక్ష కోసం అన్ని జిల్లాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 56 కేంద్రాల్లో 17,627 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా, పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలి.వర్షాభావంపై అప్రమత్తత రాష్ట్రంలో 22 శాతం లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో పంటల పరిస్థితి, తాగునీరు, సాగునీటి లభ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలి.సమీక్షలో సీపీవో శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయాధికారి అష్టల్ బేగం, డీఎంహెచ్‌వో ఏంజెలా ఆల్ఫ్రెడ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యకు చెక్ : మల్లారంలో డ్రైనేజీ పనులు పరిశీలించిన సర్పంచ్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త,



వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామం మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా, ప్రజల మురుగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి స్పష్టం చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించిన సర్పంచ్, పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు, సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలం దృష్ట్యా కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ డ్రైనేజీ పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం సర్పంచ్ అర్పిత వీరారెడ్డి మాట్లాడుతూ..మల్లారం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మురుగునీటి సమస్యను గుర్తించి, ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలోని ప్రతి గల్లీలో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ డ్రైనేజీ పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, కాలనీ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వనమహోత్సవంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక 8వ వార్డులో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అది ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. వర్షాకాలం మొక్కలు నాటేందుకు, అవి వేగంగా అభివృద్ధి చెందేందుకు అనుకూలమైన సమయం అన్నారు. ఈ వనమహోత్సవంలో మున్సిపల్ నర్సరీల్లో పెంచిన మొక్కలను ప్రజలకు పంపిణీ చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ జరుపుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అదనపు ఎస్పి లక్ష్మి సూచించారు. ఇల్లంతకుంటలో మంగళవారం ముస్లిం పెద్దలతో పండుగ ఏర్పాట్లపై ఆయన మాట్లాడారు.మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీని జరుపుకుంటారని తెలిపారు.ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం,మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.వండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సహకరించాలని సూచించారు.ర్యాలీలు,ఇతర కార్యక్రమాలు నిర్వహించే వారు పోలీసుల అనుమతులు తీసుకోవాలని తెలిపారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టాలన్నారు.యువత సంయమనం పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.ఇతర మతాల మనోభావాలను గౌరవిస్తూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు.ప్రజలు శాంతియుతంగా పండుగను నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని అదనపు ఎస్పి లక్ష్మి కోరారు.

వ్యవసాయ అధికారి లేక రైతుల ఇబ్బందులు

ఏఈఓను నియమించాలని డిఏఓకు వినతిపత్రంఅందజేత
ముస్తాబాద్ ప్రభాత వార్త:



బంధనకల్ గ్రామ రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి లేక పంటల సాగు,విత్తనాల ఎంపిక,ఎరువుల వినియోగం,చీడ పురుగుల నివారణపై, ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు,విత్తనాల పంపిణీపై పూర్తి సమాచారం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామములో అందుబాటులో వుంటే రైతులకు సంభందించిన సమస్యల్ని వెంటనే పరిష్కరించుకోవచ్చునని,వెంటనే రెగ్యులర్ వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించాలని మంగళవారం బంధనకల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కస్తూరి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యములో గ్రామ రైతులు డిఏఓకు,ఆత్మ కమిటీ చైర్మన్ కొడం రాజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ రైతులు పాల్గొన్నారు.